ANDHRA JYOTI VIJAYAWADA. Regd. No. H 543

ఉదయం ★★ Telephone : 4343

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా రు. పై.	పోస్టు ద్వారా రు.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

121440

కొత్త చిట్టీలు
మార్గదర్శి చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్
హైదరాబాదు-1 ✆ విజయవాడ-2

సంపుటి 10 :: సంచిక 252 | విజయవాడ, మార్చి 17, 1970 మంగళవారం | 6 పేజీలు :: 12 పైసలు

"పశ్చిమ బెంగాల్‌లో అవసరమైతే ప్రెసిడెంట్ పరిపాలన"

శాంతి భద్రతల రక్షణకు సమస్త చర్యలు గైకొనగలమని లోకసభలో ప్రధాని హామీ

కలకత్తాకు సెంట్రల్ రిజర్వు పోలీసులను పంపినందుకు శ్రీ జ్యోతిబసు నిరసన

న్యూఢిల్లీ, మార్చి 16—

పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పరిపాలన అవసరమైతే, అక్కడ శాంతిభద్రతలను కాపాడడానికి సమస్త చర్యలను గైకొనగలమని నేడు లోకసభలో ప్రధాని శ్రీమతి ఇందిరా ప్రకటించారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, పశ్చిమ బెంగాల్‌లో మార్క్సిస్టులకు, రైటిస్టులకు మధ్య సామరస్యాన్ని నాశనంచేయడానికి తాను ప్రయత్నించలేదని చెప్పారు.

శ్రీ డి.ఎన్.పట్టోడియా అడిగిన ప్రశ్నకు హోం మంత్రి శ్రీ వై.బి. చవాన్ బదులు చెబుతూ, పశ్చిమ బెంగాల్‌లో పరిస్థితి "అత్యంత తీవ్ర రూపం" దాల్చినప్పటికీ కేంద్రం త్వరపడి ఆ వ్యవహారంలో జోక్యం చేసికొనగలదని భావించరాదని, చట్ట సమ్మతంగా ఏర్పడిన శాసన సభలు తమ విధులను నిర్వర్తించేటట్టు చూడడం తమ ఆశయమని పేర్కొన్నారు.

చట్ట సమ్మతమైన శాసన సభలు అక్కడ పనిచేస్తూ వున్నప్పుడు ఆ రాష్ట్ర పరిస్థితి గురించి తాను ఏ దైనా చెప్పగలనని ఏ విధంగా భావించగలరు? అని శ్రీ చవాన్ ప్రశ్నించారు.

శాంతి భద్రతలు పరిరక్షితమైనవో, లేక అవి విచ్ఛిన్నమైనవో తెలుపడానికి సరియైన కొంతబద్ద ఏమీలేదని ఆయన అన్నారు.

మార్క్సిస్టుల ప్రభుత్వానికి ప్రధాని వర్గం వ్యతిరేకత

కలకత్తా, మార్చి 16—పశ్చిమ బెంగాల్‌లో అధికార కాంగ్రెసు పార్టీ ((ప్రధాని వర్గం) మార్క్సిస్టులు ఏర్పాటుచేయగల ప్రభుత్వాన్ని వ్యతిరేకించగలదని ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ విజయ్‌సింగ్ నహార్ నేడు ప్రకటించారు.

యునైటెడ్ ఫ్రంట్‌లో భాగస్వాములైన తొమ్మిది పార్టీలు ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ రాజీనామా చేసినప్పుడు మార్క్సిస్టులు కొత్త మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకించగలమని నిన్న ప్రకటించాయి.

శ్రీ జ్యోతిబసు నిరసన

పశ్చిమ బెంగాల్ ఉప ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు ముఖ్యమంత్రి శ్రీ ముఖర్జీ రాజీనామా చేయమన్న సమావేశంలో కలకత్తాకు సెంట్రల్ రిజర్వు పోలీసు దళాలను పంపడం పట్ల నేడు తన తీవ్ర నిరసన తెలియజేశారు.

ఈ రిజర్వుపోలీసు దళాలను వెంటనే ఉపసంహరించుకొనాలని ఆయన కేంద్రాన్ని కోరారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి టెలిప్రింటర్ ద్వారా పంపిన ఒక సందేశంలో కలకత్తాకు, ఇతర ప్రదేశాలకు సెంట్రల్ రిజర్వు పోలీసు దళాలను పంపినట్టు, సెంట్రల్ రిజర్వు పోలీసు దళాలు, సైనికాధికారులు తమకు తాముగా హోం శాఖ అధికారులకు తోడ్పడగలమని చెబుతున్నారని శ్రీ బసు తెలియజేశారు.

ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌కుమార్ ముఖర్జీ తనతో సంప్రతింపులు జరపకుండా ప్రజోద్యమాలను, ఆయన 'విప్రోహానికి' వ్యతిరేకంగా జరగగల నిరసనోద్యమాలను అణచివేయడానికి సెంట్రల్ రిజర్వు పోలీసు, సైనికాధికారుల సహాయాన్ని కోరినట్టు శ్రీ బసు ఆరోపించారు.

అజయ్ రాజీనామా

కలకత్తా, మార్చి 16—

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ తమ రాజీనామాను నేటి రాత్రి గవర్నరుకు సమర్పించారు.

ఆకాశవాణి కలకత్తా కేంద్రంలో మంత్రి శ్రీ ముఖర్జీ ప్రసంగిస్తూ ప్రజలకు భద్రత చేకూర్చలేనందువలన ఈ చర్య గైకొన్నట్టు పేర్కొన్నారు.

తాను ఇంకా పదవిలో కొనసాగడమంటే ప్రజలకు ద్రోహంచేయడమేనని ఆయన పేర్కొన్నారు.

పార్టీల మధ్య సంఘర్షణలను, లూటీలను, హత్యలను, స్త్రీల పట్ల అగౌరవాన్ని, తాను నిలుపుదల చేయలేకపోయానని ఆయన పేర్కొన్నారు.

ఈ చర్యలు ఇంకా కొనసాగుతూనే వున్నాయని ఆయన అన్నారు.

గవర్నర్‌తో సమావేశం

కలకత్తా, మార్చి 16— పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ నేటి రాత్రి 7.30 గంటలకు రాజభవనంలో ప్రవేశించారు.

దక్షిణ ద్వారం నుంచి శ్రీ ముఖర్జి రాజభవనంలోకి ప్రవేశించారు.

ముఖ్యమంత్రి గవర్నర్‌ను కలుసుకొని రాజీనామా సమర్పించకుండా నిరోధించడానికి అసంఖ్యాకంగా ప్రజలు రాజభవనం చుట్టముట్టి వున్నారు.

బీహార్ అసెంబ్లీలో తీవ్ర గందరగోళం

గవర్నర్ ప్రసంగానికి అంతరాయం కలిగించడానికి ప్రతిపక్షాల యత్నం

పాట్నా, మార్చి 16—

రాష్ట్ర శాసనసభల సంయుక్త సమావేశంలో గవర్నరు ప్రసంగిస్తూ వుండగా ప్రతిపక్ష సభ్యుల నినాదాలు, వెక్కిరింతలు, అవహేళనలతో ఇంతకుముందు ఎన్నడు లేనంత గందరగోళం ఏర్పడింది.

బడ్జెట్ సమావేశాల ప్రారంభ సూచకంగా గవర్నర్ శ్రీ విశ్వానంద కనుంగో నేడు ఉభయ సభల సంయుక్త సమావేశంలో ప్రసంగించాడు.

ప్రసంగించడానికి శ్రీ కనుంగో లేవగానే ఎస్. ఎస్. పి. సభ్యుడు శ్రీ రామానంద తివారి లేచి నిలబడి ఇలా అన్నారు:

"మేము మిమ్ములను "రాజ్యపాల్"గా భావించడం లేదు. రాష్ట్రంలో మైనారిటీ ప్రభుత్వాన్ని ఏర్పరచడానికి మీద అవలంబించిన విధానం పట్ల మీరు ఈ సభలో మాట్లాడే హక్కును శోల్పోయారు."

ఆ మాటలు తాను విన్నానని గవర్నర్ శ్రీ తివారికి జవాబిచ్చారు. అనంతరం గందరగోళం మధ్యనే తమ ప్రసంగం చదవడం ప్రారంభించారు.

ఇంతలో జనసంఘ్ నాయకులు శ్రీ రవీన్‌చంద్ర వర్మ లేచి గవర్నర్ నుద్దేశించి ఏదో అన్నాడు. గందరగోళం మధ్య ఆ మాటలు వినపడ లేదు. అలాగే ఆయనకు గవర్నర్ చెప్పిన జవాబు కూడా ఆ అడుపులమధ్య వినరాలేదు.

ఈ సంఘటన జరిగిన వెంటనే జనసంఘ్ సభ్యులు వాకౌట్ చేశారు.

గవర్నర్ తమ ప్రసంగాన్ని ఏడు నిమిషాలలో పూర్తిచేసి, వెంటనే సభ నుంచి బయటకు వెళ్ళారు. ఆయన బయటకు వెళ్ళేవరకు ఎస్. ఎస్. పి. సభ్యులు కేకలువేస్తూ, నినాదాలు చేస్తూనే వున్నారు.

"ప్రజాస్వామ్య హంతకుడా వెనుకకు వెళ్ళు", "ఇందిరా బాద్ ముర్దాబాద్", "రాజ్య పాల్ ముర్దాబాద్" అంటూ వారు నినాదాలు చేశారు.

గందరగోళం మధ్య గవర్నర్ ప్రసంగం పత్రికా విలేకరుల గ్యాలరీ వరకు వినపడ లేదు.

బందోబస్తు చర్యలు

బాబూ ఎనిమిదిన్నర నెలల తరువాత తిరిగి ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాల సందర్భంగా తీవ్రమైన బందోబస్తు చర్యలు గైకొన్నారు.

ముందు జాగ్రత్తచర్యగా మొదటి రెండు రోజులు ప్రేక్షకులను అనుమతించరాదని అధికారులు నిర్ణయించడంతో నేడు ప్రేక్షకుల గ్యాలరీలు బోసిగా వున్నాయి.

సభ్యులకు స్పీకర్ స్వాగతం చెప్పిన తరువాత గవర్నర్‌కు స్వాగతం చెప్పే నిమిత్తం సభ కొద్దిసేపు వాయిదాపడింది.

సభలో హోమ్‌రైన ఒకే ఒక బయటి వ్యక్తి పార్లమెంటుసభ్యులు శ్రీ రామశేఖర్ సింగ్.

బడ్జెటు సమర్పణ

ముఖ్యమంత్రి శ్రీ దరోగా ప్రసాద్‌రాయ్ అసెంబ్లీలో 1970-71 సంవత్సరానికి బడ్జెట్టు ప్రతిపాదించారు.

ఆయన ఈ బడ్జెట్టులో 25.34 కోట్ల లోటు చూపారు.

కౌన్సిల్‌లో ఆరోగ్యశాఖ మంత్రి శంకర్‌దయాళ్ సింగ్ బడ్జెట్టు ప్రతిపాదించారు.

అవిశ్వాస తీర్మానం ప్రతిపాదనకు ఎస్.ఎస్.పి. నిర్ణయం

శ్రీ దరోగా ప్రసాద్‌రాయ్ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించాలని బీహార్ సంయుక్త సోషలిస్టు పార్టీ నిర్ణయించింది. ఈ నిర్ణయానికి అనుకూలంగా 24 ఓట్లు ప్రతికూలంగా 22 ఓట్లు వచ్చాయి.

ఏకుగురు లెజిస్లేటర్స్ సమావేశానికి హాజరుకాలేదు.

రాయ్ మంత్రివర్గాన్ని కూలద్రోసిన తరువాత సంయుక్త విధాయక్‌దళ్ మంత్రివర్గం ఏర్పాటుకు కృషి చేయవలసిందిగా పార్టీ సమావేశంలో అహ్వానించిన తీర్మానంలో శ్రీ తివారిని ఆదేశించారు.

శ్రీరాయ్ ప్రభుత్వాన్ని పడగొట్టడంలో ప్రతిపక్ష కాంగ్రెసు, జనసంఘం, స్వతంత్ర, జనతాపార్టీల సహకారం తీసుకోవలసిందిగా సలహా ఇచ్చారు.

సమావేశం అనంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ శ్రీ తివారి, తన భవిష్య కార్యక్రమాన్ని ఒకటి రెండు రోజులలో ప్రకటించగలనని చెప్పారు.

(మిగతా 4 వ పేజీలో)

లోకతంత్రం

"మంత్రిగారు చెప్పేది మీకు అర్థమవుతోందా?"

"రెండు సభల్లో ఒకే టైములో మాట్లాడ్డానికి పొరపాటున ఒప్పుకున్నార్ట. అందుకని రెంటిని కలిపేసి వారి కొక వాక్యం, వీరి కొక వాక్యం చెబుతున్నారు."

విజయవాడలో గుజరాత్ గవర్నర్

విజయవాడ, మార్చి 16—గుజరాత్ గవర్నర్ శ్రీ శ్రీమన్నారాయణ్ నేడిక్కడికి హైదరాబాద్ నుంచి విమానంలో వచ్చారు. ఆయనకు విజయవాడ సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జి.ఎస్. రాజు నేటి మధ్యాహ్నం విందుచేశారు.

సమ్మెలో పాల్గొన్నవారిపట్ల ప్రభుత్వ దృఢవైఖరి

రాష్ట్ర ఎన్. జి. ఓ. ల సమస్యపై శాసనసభలో ముఖ్యమంత్రి స్పష్టీకరణ

వాయిదా తీర్మానం అనుమతి విషయంలో స్పీకర్ నిర్ణయం నేటికి వాయిదా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 16—

ఎస్. జి. ఓ.ల కోర్కెల పట్ల పూర్తి సానుభూతిని వ్యక్తపరుస్తూనే, గత మంగళవారంనాడు జరిగిన ఒక రోజు నిరసన సమ్మెలో పాల్గొన్నవారిపై ప్రభుత్వం గట్టిగా చర్య తీసుకుంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నేడు స్పష్టం చేశారు.

ప్రభుత్వం సలహా ఇచ్చినప్పటికీ లెక్కచేయకుండా ఉద్యోగులు సమ్మె జేసినందున, తమ చర్యవల్ల ఏర్పడే తదుపరి ఎదురీతులను వారు ఎదుర్కొనవలసి వుంటుందని ప్రభుత్వ వైఖరిని వివరించినట్టు.

ఉద్యోగులపై ప్రభుత్వం తీసుకున్న చర్యపై ప్రతిపక్ష పార్టీలు తీసుకొచ్చిన మూడు వాయిదా తీర్మానాలను అనుమతించే విషయంపై రాష్ట్ర శాసనసభలో జరిగిన కొద్దిపాటి చర్చకు ముఖ్యమంత్రి ఇచ్చిన సమాధానాన్ని బట్టి ఇది మరింత స్పష్టమైంది.

ముఖ్యమంత్రి సమాధానం ఇచ్చిన తరువాత, సమ్మెలో పాల్గొన్నందుకు సర్వీసుల నుంచి తొలగించిన ఉద్యోగులను తిరిగి చేర్చుకునే విషయమై ముఖ్యమంత్రి నుంచి హామీ పొందడానికి ప్రతిపక్ష సభ్యులు విఫలయత్నం చేశారు.

ప్రభుత్వానికి స్పీకర్ సలహా

"నిర్ణయాన్ని పునరాలోచించవలసిందని సభ్యుల తరపున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నానని" స్పీకర్ శ్రీ టి. వి. రెడ్డి చెప్పారు.

ఆ వాయిదా తీర్మానాలకు శ్రీ కోన ప్రభాకరరావు, శ్రీ అనిదాత మాధవరావు, శ్రీ పూల సుబ్బయ్య, శ్రీ ఎం. టి. పరాంకుశం సంయుక్తంగాను, శ్రీ సి. కె. రావు, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య విడివిడిగాను నోటీసులు ఇచ్చారు.

ఆ తీర్మానాలను అనుమతించడానికి తమ కారణాలను వివరించవలసిందని స్పీకర్ సభ్యులను కోరారు. సభ్యుల అభిప్రాయాలను, ప్రభుత్వ సమాధానాన్ని విన్నతరువాత స్పీకర్ తన రూలింగ్‌ను రేపటికి వాయిదా వేశారు. కాని లెజిస్లేటర్, జనరల్ అడ్మినిస్ట్రేషన్ ఏర్పాటుపై చర్చ సంబంధించి ఈ సమస్యను చర్చించవచ్చునని స్పీకర్ తరువాత సూచించినందున, ఆ తీర్మానాలను అనుమతిందరోనని స్పష్టమౌతున్నది.

శ్రీ ప్రభాకరరావు ప్రసంగం

శ్రీ కోన ప్రభాకరరావు (పాతకాంగ్రెస్) మాట్లాడుతూ. గత సంవత్సరంలో తెలంగాణా ఉద్యోగులు సమ్మెచేసినట్టుగా, ప్రభుత్వం వారిని క్షమించిన విషయాన్ని గుర్తుచేసి, ఒక రోజు సమ్మెను శిలపు దినంగా పరిగణించాలని ఆయన సూచించారు.

చర్చ జరుగుతున్న సమయంలో ముఖ్యమంత్రి సభలో లేరు. ముఖ్యమంత్రి సచివులు హాజరుకానందుకు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య సమయంలో ముఖ్యమంత్రి సభకు వచ్చారు.

ఆంధ్ర ఎన్. జి. ఓ.లు ఎంతో విధేయతతో వ్యవహరించారని, ప్రభుత్వం విశ్వసించి వైఖరితో వ్యవహరించకూడదని శ్రీ వావిలాల చెప్పారు. శ్రీ పూలసుబ్బయ్య, శ్రీ ఎ. మాధవరావు, శ్రీ టి. ఎన్. రెడ్డి, శ్రీ కె. మనస్వామి కూడా ప్రసంగించారు.

ముఖ్యమంత్రి తమ సమాధానంలో ఉద్యోగుల ప్రస్తుత ఆందోళనకు వెనుకనున్న కారణాలను వివరించి, ఉద్యోగులపట్ల ప్రభుత్వం ఎంతో ఉదారంగా, సానుభూతితోను వ్యవహరించిన విషయం గత సంవత్సరం ఏకసభ్య కమిషన్ సిఫారసు చేసిన వేతన స్కేల్స్‌ను సవరించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ వేతనాల సవరణ వల్ల సంవత్సరానికి అయిదు కోట్ల రూపాయలు ప్రభుత్వంపై అదనపు భారం పడిందని ముఖ్యమంత్రి చెప్పారు.

ప్రస్తుత ఆర్థిక పరిస్థితిలో, మరి వేతనాల సవరణను ప్రభుత్వం చేయలేదని, దానివల్ల ప్రభుత్వంపై పదికోట్ల రూపాయల అదనపు భారం పడుతుందని ఆయన చెప్పారు. దీనిని అంగీకరించినట్టయితే, రాష్ట్రంలోని అభివృద్ధి కార్యక్రమాలు స్థంభించి పోతాయని ముఖ్యమంత్రి హెచ్చరించారు. ఉద్యోగుల వేతనాలు సవరించడం వల్ల ప్రభుత్వంపై అదనపు భారం పడినట్టు ఈరోజు ఆయన తరచుగా పేర్కొన్నారు. మునిసిపల్ కార్మికుల కోర్కెలను కూడా తాము పరిశీలించవలసి వుందని ఆయన చెప్పారు.

తమపట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న సానుభూతి వైఖరిని గమనించకుండా ఉద్యోగులు లాంటి సమ్మెకు తలపడడం దురదృష్టకరమని అయన చెప్పారు. పెయిడ్ లీవు ప్రకటన అంశికమైనదనీ, జీతాలపట్ల కోర్కెను ఆయన తిరస్కరించారు. అందువల్ల 1.61 కోట్ల రూపాయలు వ్యయం అవుతుందని ముఖ్యమంత్రి చెప్పారు.

ఉద్యోగుల చిన్న సమస్యలలో చిక్కింటిని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రొబేషనర్లకు వేతనం తిరిగి ఇచ్చే విషయం ఏప్రిల్ నెల తరువాత పరిశీలిస్తామన్నారు.

తాత్కాలిక ఉద్యోగులను తొలగిస్తూ ఇచ్చిన ఉత్తరువును రద్దుచేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పు, పిటిషనర్లకు మాత్రమే వర్తిస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. తాత్కాలిక ఉద్యోగులందరి మాత్రమే తొలగించడం జరిగిందని, ఇంతవరకు 72 మందిని తిరిగి క్రింది ఉద్యోగులను తగించినట్టు ముఖ్యమంత్రి చెప్పారు.

ఉద్యోగులపట్ల కక్షసాధింపు వైఖరి సమస్యే లేదని ముఖ్యమంత్రి స్పష్టంచేసి, ఉద్యోగుల కోర్కెలను తీర్చడం ఇంక అసాధ్యమని, అందు లాంటి సమ్మె జరుపవలసిన అవసరమేమి ఎదురైనదని ఆయన ప్రశ్నించారు.

25 నుంచి వారం రోజులపాటు సమ్మె

అవసరమైతే దానిని కొనసాగిస్తామని ఎన్. జి. ఓ. ల నాయకుడు శ్రీరాములు వెల్లడి

మార్చి 25 నుంచే టీచర్స్ నిరవధిక సమ్మె ప్రారంభిస్తారని శ్రీ రామమూర్తి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, మార్చి 16—

సంయుక్త కార్యాచరణ సంఘంలో సంబంధం గల వివిధ యూనియన్స్‌కు చెందిన రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు ఈ నెల 25 నుంచి వరుసగా వారం రోజులపాటు సమ్మె చేయనున్నారు.

అనంతర పరిణామాలనుబట్టి అవసరమయితే ఈ సమ్మెను వచ్చే నెలలో కూడా కొనసాగించగలరని ప్రభుత్వాన్ని సంయుక్త కార్యాచరణ సంఘం కన్వీనర్ శ్రీ ఎ. శ్రీరాములు హెచ్చరించారు.

నేడిక్కడ ఎత్తికా విలేకరులు గోష్ఠిలో ప్రసంగిస్తూ కొత్త వేతనాల స్కేళ్ళలో కొద్దిపాటి మార్పులను, వేతనాల స్కేళ్ళలోని లోపాలు తొలగింపుల, పెయిడ్ సెలవులను, పెండుగుపరచడం వంటి కనీసాంశాలను పట్టి ప్రభుత్వ దృష్టిని మరలించడానికి మాత్రమే మార్చి 10 వ తేదీ ఒక రోజు సమ్మె చేసినట్టు ఆయన వివరించారు.

నిబంధనలకు సంబంధించిన మామూలు సూత్రాలను కూడా ఉల్లంఘించి ఈ చర్యలు గైకొన్నారని ఆయన చెప్పారు. ఉద్యోగుల ఐస్ కన్వెషన్స్ రద్దుచేశారని కూడా ఆయన చెప్పాడు.

తమ ఉద్యోగుల కోర్కెలపట్ల సానుభూతి వున్నట్టు ప్రభుత్వం ప్రకటనలు చేస్తుంది. అటువంటి ప్రభుత్వం కనీసం హైకోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికి ప్రతీకార చర్యలు కొనసాగించింది. ఇటువంటి ఎరిస్థితులలో సదీర్ఘసమ్మె కొనసాగించడంతప్ప మార్గాంతరం లేనిస్థితిలో ఉద్యోగులున్నారు" అని ఆయన అన్నాడు.

ప్రభుత్వ ప్రతీకార చర్యలు

"అయితే ఈ సమ్మె జరిపినందుకే ప్రభుత్వం మున్నెన్నడూ లేని విధంగా అసాధారణ ప్రతీకార చర్యలను గైకొన్నది. ప్రభుత్వం ఉద్యోగుల సాధక బాధకాలను సానుభూతితో అర్థం చేసుకొవడానికి బదులు ఇటువంటి శిక్షలతో వగపీడ్చుకునే ధోరణితో వ్యవహరించడం మిక్కిలి దురదృష్టకరం.

ఇటువంటి పాతపడిన విధానాలు సమస్యను పరిష్కరించ లేవు. ఇవి మరింత రెచ్చగొట్టడానికే ఉపయోగపడతాయి" అని ఆయన హెచ్చరించారు.

మార్చి 10 సమ్మెలో పాల్గొన్న నేరానికి 850 మంది శాశ్వతోద్యోగులను సర్వీసుల నుంచి తొలగించారని, అత్యధిక సంఖ్యలో ఒక ప్రమోషన్ పొందిన వారిని తక్కువ స్థాయికి డిప్రమోట్ చేశారని ఆయన అన్నాడు.

(మిగతా 4 వ పేజీలో)

జంటనగరాలలో నాలుగు బస్సులకు నిప్పు

తెలంగాణా ఆందోళన కారులచే హఠాత్తుగా దౌర్జన్య చర్యలు ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 16—

తెలంగాణా ఆందోళన కారులు నేటి ఉదయం హఠాత్తుగా దౌర్జన్య చర్యలకు తలపడి, జంట నగరాలలో నాలుగు బస్సులకు నిప్పుపెట్టారు, మరి 25 బస్సులపై రాళ్ళు రువ్వారు.

నగరంలోని వివిధ ప్రాంతాలలో మంచి రద్దీ సమయంలో ఆందోళనకారులు బస్సులపై హఠాత్తుగా దాడిచేయడం పోలీసులకు, రోడ్డు రవాణా సంస్థ అధికారులకు ఆశ్చర్యం కలిగించింది.

రాళ్ళు రువ్విన ప్రాంతాలలో బస్సులను వెంటనే రెండు గంటలపాటు ఉపసంహరించి ఇతర మార్గాలకు మళ్ళించారు. ఆందోళన కారులు దాదాపు గెరిల్లా ఎత్తుగడలు అవలంబించారు. పెట్రోలు టిన్నులతో రావడం. బస్సులకు నిప్పంటించి మాయంగావడం చేశారు.

నల్లకుంట, బీగం బజార్ వద్ద నేటి ఉదయం సత్యాగ్రహం చేసిన 19 మందిని అరెస్టు చేసినట్టు ప్రజాసమితి వర్గాలు తెలియజేశాయి.

నిప్పుపెట్టిన బస్సులలో రెండు పూర్తిగా చెడిపోయాయి.

ముగురు బస్సు డ్రైవర్లు గాయపడ్డారు. వారిలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. అతనిని ఆస్పత్రిలో చేర్చారు.

చిక్కల్‌గుడా, ఇస్లామియా బజార్, గౌలిగుడా, మూసీనదిపై రాష్ట్ర రైట్రీ ఎదుట బస్సులు తగులబెట్టారు.

పారశాలల బహిష్కరణకు విద్యార్థుల నిర్ణయం

ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ ఎం. చెన్నారెడ్డి సమక్షంలో విద్యార్థినుల కార్యాచరణ కమిటీ నేటి ఉదయం సమావేశంపై ప్రత్యేక తెలంగాణా సాధించేవరకు నిరవధికంగా కళాశాలను, పాఠశాలలను బహిష్కరించాలని నిర్ణయించారు. ప్రజాసమితి మహిళా విభాగం కన్వీనర్ శ్రీమతి శాంతాదాయ్‌కూడా ఆ సమావేశంలో పాల్గొన్నారు. కన్వీనర్‌గా కుమారి భానుమతిని ఎన్నుకున్నారు.

34 మంది అరెస్టు

నగరంలో నిషేధాజ్ఞలను ఉల్లంఘించి, సత్యాగ్రహాలు నిర్వహించినందుకు తెలంగాణా ఉద్యమకారులను 34 మందిని అరెస్టు చేసినట్టు పోలీసు అధికారులు వెల్లడించారు.

బేగంబజారు, చాదర్‌ఘాట్, వర్మినార్, నల్లకుంటలలో వీరు సత్యాగ్రహాలు చేస్తున్నట్టు చెప్పబడుతున్నది.

12మంది ఉన్నత పాఠశాలల విద్యార్థులు, తొమ్మిది మంది సస్పెండు వ్యాపారస్థులు, నలుగురు నిరుద్యోగులు, ముగ్గురు కూలి పనివారు, ఇద్దరు వడ్రంగులు, దర్జీ, వ్యాపారి, ఇంటి పనులు చేసేవారు. రిక్షాడ్రైవర్ అయిన సైనికోద్యోగి సత్యాగ్రహాలు చేసి అరెస్టు అయినట్టు పోలీసు అధికారులు వెల్లడి చేశారు.

తమిళనాడులో వికలాంగుల సమస్యలను పరిష్కరించడానికి నిపుణులతో కూడిన శాశ్వత సంస్థను ఏర్పాటుచేయనున్నట్టు పరిశ్రమల మంత్రి శ్రీ ఎస్. మాధవన్ తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభకు కొత్త నామినేషన్‌లు

శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్‌తోసహా మరి ముగ్గురి పోటీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 16— ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభ ఎన్నికలలో పోటీ చేయడానికి నేడు మరి ముగ్గురు అభ్యర్థులు తమ నామినేషన్‌లను దాఖలుచేశారు.

మొత్తం అరు స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఇంతకుముందు అయిదుగురు అభ్యర్థులు నామినేషన్‌లు వేశారు.

కొత్తగా నామినేషన్‌లు దాఖలు చేసిన ముగ్గురు అభ్యర్థులు వీరు: శ్రీ వి.బి. రాజు (తెలంగాణా యునైటెడ్ ఫ్రంట్), శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్ (ఇండిపెండెంట్) శ్రీ జి. నారాయణరెడ్డి (అధికారకాంగ్రెస్).

కేంద్ర కార్మిక మంత్రి శ్రీ డి. సంజీవయ్య తరఫున మరొక నామినేషన్ దాఖలు చేశారు.

నామినేషన్‌లకు రేపు చివరి రోజు.

శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్‌ను ప్రతిపక్ష కాంగ్రెసు బలపరుస్తున్నది.

ప్రస్తుతం రంగంలోవున్న అభ్యర్థులు వీరు: శ్రీ వై. అనినారాయణరెడ్డి, శ్రీ డి. సంజీవయ్య, శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణరావు, శ్రీ జి. నారాయణరెడ్డి (అధికార కాంగ్రెసు), శ్రీ కాట్రగడ్డ శ్రీనివాసరావు (ఇండిపెండెంట్). ఈయనను అధికార కాంగ్రెసు, ఉభయ కమ్యూనిస్టు పార్టీలు బలపరుస్తున్నాయి.

శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్ (ఇండిపెండెంట్). ఈయనను ప్రతిపక్ష కాంగ్రెసు బలపరుస్తున్నది. శ్రీ వి. బి. రాజు (తెలంగాణా యునైటెడ్ ఫ్రంట్), శ్రీ ఎస్. డి. ఎం. ప్రసాదరావు (మార్క్సిస్టు).

పోలింగ్ మార్చి 28వ తేదీన జరుగుతుంది.

తెలంగాణా ప్రాంతీయ సంఘానికి విస్తృతాధికారాలు

అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 16— తెలంగాణా ప్రాంతీయ సంఘానికి విస్తృతాధికారాలు ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో జనరల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ బడ్జెట్టు ఎత్తును ప్రవేశపెడుతూ ప్రకటించారు.

ఈ ఎత్తులో 4,66,74,000 రూపాయలు పంపాలని చేయాలని ముఖ్యమంత్రి కోరారు.

అవినీతి నిరోధకశాఖ ఈ సంవత్సరంలో 151 మంది గెజిటెడ్ ఉద్యోగులు, 17 మంది నాన్-గెజిటెడ్ ఉద్యోగులను శిక్షించినట్టు ఆయన వెల్లడించారు.

1969 సంవత్సరానికి 84 ప్రాథమిక విచారణలు, 238 నియత విచారణలు పెండింగులో వున్నాయన్నారు.

సైప్రస్ మాజీ మంత్రి దారుణ హత్య

నికోసియా, మార్చి 16— సైప్రస్ మాజీ ఆంతరంగిక శాఖ మంత్రిని అజ్ఞాత వ్యక్తులు కాల్చి హత్యచేసినట్టు అధికార ప్రతినిధి వెల్లడించారు.

నికోసియాకు అరు కిలోమీటర్ల దూరంలో ఆయన కారులో వుండగానే హత్య జరిగింది.

1970 మార్చి 17 మంగళవారం
శ్రీ సౌమ్యనామ సంవత్సర ఫాల్గుణ శు॥ దశమి
దశమి : రా॥ 8–15 పునర్వసు : రా॥ 8–37
వర్జ్యం : ఉ॥ 7–08 నుంచి 8–58 వరకు
" తె॥ 5–39 "

* * *

1970 మార్చి 18 బుధవారం
శ్రీ సౌమ్యనామ సంవత్సర ఫాల్గుణ శు॥ ఏకాదశి
ఏకాదశి : రా॥ 10–53 పుష్యమి : రా॥ 11–43
శే. వర్జ్యం: ఉ॥ 7–27 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

కాశ్మీర్ సంక్షోభం

ఆసేతు శీతాచలం ఈనాడు ఏదో విధమైన సంక్షోభానికి లోనుకాని రాష్ట్రాలు పట్టుమని రెండు మూడైనా వున్నవో లేదో. ఇంచుమించుగా ప్రతి రాష్ట్రం రాజకీయంగా సంక్షుభితంగానే వుంది.

ఇందుకు సరికొత్త నిదర్శనం కాశ్మీర్ రాష్ట్రం. అయితే, దాని పరిస్థితిలో ఒక విలక్షణత్వం వుంది. శ్రీ సాదిక్ ప్రభుత్వానికి బయటి నుంచి ప్రమాదం రాలేదు. ఆయన పార్టీలో నుంచే వ్యతిరేకత బయలుదేరింది.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడైన శ్రీ సయ్యద్ మీర్ కాశింకు, ముఖ్యమంత్రి శ్రీ సాదిక్‌కు మధ్య కడచిన మూడేళ్ళుగా స్పర్థలు రగులుతున్నాయి. ప్రదేశ్ కాంగ్రెసును తన చెప్పుచేతలలో వుంచుకోవాలని శ్రీ సాదిక్ ప్రయత్నం. లెజిస్లేచర్ పార్టీని తన అజమాయిషీలో వుంచుకోవాలని శ్రీ కాశిం ప్రయత్నం.

ఇప్పుడు లెజిస్లేచర్ పార్టీలో సుమారు 35 మంది ముఖ్యమంత్రి శ్రీ సాదిక్ పట్ల తమకు విశ్వాసంలేదని తెలియజేసినట్టు వార్తలు వచ్చాయి. శాసనసభ సభ్యుల సంఖ్య 71 కాగా, కాంగ్రెసు పార్టీ బలం 61 వున్నది. ఇందులో 35 మంది నాయకునిపై విశ్వాస రాహిత్యాన్ని ప్రకటించిన మాట నిజమైతే ఆయన తన పదవి నుంచి వైదొలగక తప్పదు.

అయితే, శ్రీ సాదిక్ ఈ పరిస్థితిని హుందాగా ఎదుర్కొనడం ఇష్టంలేక శాసనసభను గవర్నరుచే ప్రొరోగ్ చేయించారు. ఇది అనుచిత చర్య అనడంలో సందేహం లేదు. హరియానాలో ముఖ్యమంత్రి చర్య శ్రీ సాదిక్‌కు ఒక ఉదాహరణగా వినియోగపడి వుండవచ్చు. పార్టీలోనో, శాసనసభలోనో తమకు బలం తగ్గిపోయినదని భయం కలిగినప్పుడల్లా రాష్ట్ర ముఖ్యమంత్రులు ఈ విధంగా అసెంబ్లీని ప్రొరోగ్ చేయించడం, ఆ విధంగా లభించిన వ్యవధిలో నయానా భయనా శాసనసభ్యులను తిరిగి తమవైపు తిప్పుకొన యత్నించడం ఒక చెడ్డ సంప్రదాయంగా పరిణమించే ప్రమాదం ఏర్పడుతున్నది.

అసెంబ్లీని ప్రొరోగ్ చేయించడానికి శ్రీ సాదిక్ చెబుతున్న కారణాలు సంతృప్తికరంగా లేవు. రాష్ట్రంలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడిన కారణంగా అసెంబ్లీ ప్రశాంతంగా సమావేశాలు జరపడం సాధ్యం కావడం లేదన్నది ఒక కారణం. అయితే, ఈనాడు ఎన్ని రాష్ట్రాలలో ఉద్రిక్త పరిస్థితులు లేవు? అంత మాత్రాన శాసనసభలను ప్రొరోగ్ చేయించవలసిందేనా? నిజానికి శ్రీ సాదిక్ తిరిగి తన బలాన్ని పెంపొందించుకొనడానికి వ్యవధి కోసమే అసెంబ్లీని ప్రొరోగ్ చేయించినట్టు అనుమానం కలగడం లేదా?

ఈ పరిస్థితిలో కేంద్రం ఏమి చేయనున్నదో ఇంకా వెల్లడి కాలేదు. కాశిం వర్గం, సాదిక్‌వర్గం రెండూ ప్రధాని కాంగ్రెసును సమర్థిస్తున్నట్టివే. అందుచేత ఇది పార్టీ అంతరంగిక వ్యవహారమని ప్రధాని కాంగ్రెసు వాదించవచ్చు. కాని, ఇది అంత తేలిక వ్యవహారం కాదు. కాశ్మీర్ కీలకమైన రాష్ట్రం; వివాదగ్రస్త ప్రాంతం. కాశ్మీర్ ఇండియాలో అంతర్భాగమన్న విషయాన్ని అంగీకరించని ప్లెబిసైట్ ఫ్రంట్ ప్రజలలో తన బలాన్ని క్రమంగా పెంచుకొంటున్నది. ఎన్నికలలో కూడా పాల్గొని తన బలాన్ని నిరూపించాలని యత్నిస్తున్నది. ఈ సమయంలో కాశ్మీర్ రాజకీయంగా అస్థిరతకు లోనైతే, అధికార పక్షంలో చీలిక లేర్పడితే అది ప్లెబిసైట్ ఫ్రంట్‌కే తోడ్పడగలదని వేరే చెప్పనక్కర లేదు.

అందుచేత, కాశ్మీర్ రాజకీయ సుస్థిరత్వానికి చేయగలిగిన దంతా కేంద్ర ప్రభుత్వం చేయాలి. లెజిస్లేచర్ పార్టీలో ముఖ్యమంత్రి శ్రీ సాదిక్‌కు మెజారిటీ లేదని ధ్రువపడిన పక్షంలో, ఆయన నాయకత్వాన్ని అధిక సంఖ్యాకులు ఆమోదించని పక్షంలో నాయకత్వం మార్పుకైనా కేంద్రం వెనుదీయరాదు. శ్రీ సాదిక్ సమర్థుడేకావచ్చు. కాని, ఆయన కారణంగా కాశ్మీర్ సంక్షోభంలో పడిపోవడాన్ని అనుమతించరాదు. నాయకత్వం మార్పువల్ల కూడా సుస్థిరత్వ సాధన సాధ్యం కానప్పుడు గవర్నరు పాలనను విధించడమే శరణ్యం.

ఆంధ్ర యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజి విద్యార్థుల నిరవధిక సమ్మె

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, మార్చి 16— ఆంధ్ర యూనివర్శిటీకి చెందిన ఆర్ట్స్, కామర్స్, లా కాలేజీల విద్యార్థులు నిన్నటి నుంచి నిరవధిక సమ్మె ప్రారంభించారు. రెండవ సంవత్సరం చివర ఫస్ట్, సెకండ్ క్లాసులను నిర్ణయించడానికి మొదటి రెండు సంవత్సరాలలో వచ్చిన మార్కులను కలుపుతున్న విధానానికి వ్యతిరేకంగా వీరు ఈ సమ్మెను ప్రారంభించినట్లు తెలుస్తున్నది.

మొదటి సంవత్సరంలో ఏదైనా పరీక్షలో తప్పినట్లయితే, అట్టి విద్యార్థులకు ఏ అటంకం కలగజేయకుండా రెండవ సంవత్సరం చదువును కొనసాగించడానికి అవకాశం యివ్వాలని ఈ విద్యార్థుల సంఘం డిమాండ్ చేస్తున్నది. సమ్మెలో పాల్గొంటున్న విద్యార్థులు దాదాపు ఒక వెయ్యి మంది వరకూ వుంటారు.

విద్యార్థుల జనరల్‌డాడీ, కార్య నిర్వాహక వర్గాలలో చర్చించినమీదట ఈ సమ్మె నిర్ణయం తీసుకోవడం జరిగింది.

విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ వి. కె. సత్యనారాయణ నిన్న ఈ విషయాన్ని పత్రికా విలేకరులకు తెలియజేశారు. తమ సమ్మె నూటికి నూరుపాళ్ళు విజయవంతమైందని, సైన్స్, ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులకూడా తమకు సహకార మివ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు యూనివర్సిటి ఆవరణలోకి వచ్చినా, తరగతులకు మాత్రం హాజరు కాలేదు. వైస్ ఛాన్సలర్ శ్రీ బుల్లయ్య గత 18 రోజులనుంచి హైదరాబాద్‌లో వుంటున్నారు. రిజిస్ట్రార్ శ్రీ గోపాలకృష్ణారెడ్డి శ్రీ బుల్లయ్యను కలుసుకోనడానికి వెళ్ళారు.

సేలంలో మార్చి 15 వ తేదీన జరిగిన ముస్లింలీగ్ కార్యకర్తల సమావేశంలో తమిళనాడు ముస్లింలీగ్ పార్టీని ఏర్పాటు చేయడానికి నిశ్చయించారు.

అధికారులు రాజకీయాలలోకి దిగితే....

(నిన్నటి సంచిక తరువాయి)

బ్యాంకులు వ్యక్తుల చేతులలో వుండడం సమంజసమనుకుంటే అన్నిటిని జాతీయం చేయవలసి వుంటుంది. అన్నీ చేస్తే నష్టపరిహారం అధికమవుతుందనుకుంటే ఎంతమోతాదు నిలవటం సమంజసమో? ఎంతవరకు ఇవ్వనక్కరలేకో శోధించకుండా—కొన్ని బ్యాంకులను స్వాధీనం చేసికొనడం పాక్షికమో కాదో అటుంచి రాజకీయ ప్రయోజనానికి మాత్రం వినియోగపడిందన్నది కాదన లేదు.

సోషలిజం పేరుతో చేతికి దొరికిన ఉత్పత్తిసాధనాలను ప్రభుత్వంక్రింద పెట్టడమే సోషలిజం అయితే, సోషలిజంరాదుగదా దేశం దివాలాతీస్తుంది. దేశ సమష్టి క్షేమానికి ఉపయోగపడవలసిన ఉత్పత్తి కొద్ది మందికి మాత్రమే ఉపయోగపడడమే కాక ఉత్పత్తి తరిగి,ధరలు అధికమవడం ఒకవైపు, పనివారికి ఉత్పత్తి సాధనాలపై పెత్తనం లేనందున ఫలితం వారికి న్యాయంగా చెందక దోపిడీ చేయబడడం రెండవ వైపు జరగడాన్ని నిరోధించడం జాతీయం చేయడం క్రింద మొదట భావింపబడింది.

కాని, ఆచరణలో అది విపరీతమై ఏ వ్యక్తుల గుత్తాధిపత్యానికో మారుగా ప్రభుత్వ గుత్తాధిపత్యం ఏర్పడం జాతీయంచేయడమనేది అనుభవంలో నేర్పిన మొదటి పాఠం. పెట్టిన పెట్టుబడికి, ఉత్పత్తికి బోల్చితే సిగ్గుపడవలసిన నష్టం వస్తుంది. పనివారి పరిస్థితి మెరుగై వారికి ఉత్పత్తి సాధనాలపై పెత్తనం దొరికిందా అంటే అది దొరకలేదు సరికదా ప్రభుత్వ సంస్థలు గాపున అన్యాయాన్ని బయట పెడకూడదు. ఇక ధరల విషయం చూద్దామా అంటే ఏ ప్రభుత్వ సంస్థలోని ధరలుచూచినా ప్రయివేటు రంగం సరుకుల ధరలకన్నా అధికమనేది అందరు ఎరిగిన విషయమే. కాపున సూత్రప్రాయంగా ఇదేదో సోషలిజం అవుతుంది. దీని లోపాలను బయటపెట్టినవారంతా అభివృద్ధి నిరోధకులని ప్రచారం చేయడం అప్పటికాలం జరుగదు.

అలా అని జాతీయం చేయడం తప్పని కాదు దీని అర్థం. ప్రయోజనాలు, ఫలితాల దృష్ట్యా ఈ విధానాన్ని అమలు జరుపాలేగాని పాక్షిక రాజకీయ ప్రయోజనాలకు మాత్రం కాకూడదు కాపున, ఈ విధానాలలో గర్భితమైన అంతర్గత చైతన్యాల ఫలితంగా అవి నిష్ప్రయోజనమనే లేనప్పుడు దేశంలో అసంతృప్తి ప్రబలడం సహజం. పాలకులు తమ విధానాల స్వరూపంలోనే లోపాలున్నవని గ్రహించేదానికి బదులుగా అవి కప్పిపెట్టి వైఫల్య కారణాలు ఎవరి నెత్తిరో వెయ్యడం పరిష్కారం కాదు సరిగదా నష్టం మరింత అధికమవుతుంది.

అధికారులలో ఏమూ ?

తాము నెరవేర్చ దలచుకున్న సోషలిజం విధానమవడానికి కారణం "నిజాయితీగల అధికారులు లేకపోవడం" క్రింద ఇప్పుడు చిత్రితంచడం ఒక అపుడిక సాధువలె వుంది. "పోటీ కాంగ్రెసు అధ్యక్షుడు, ప్రధానమంత్రి అవి చుట్టు మూగివున్నవన్నీ పిల్లవాదులు" సోషలిస్టు సిద్ధాంతాలకు అంకితమైన అధికారులతో పరిపాలనా శాఖలు ఏని చేయకపోతే పనన పథకాలు జయప్రదం కానేరవు" అని విహారంగానే ప్రకటిస్తున్నాడు. కమ్యూనిస్టు నాయకుడు శ్రీ డాంగే ఈ మధ్యన ఒక ప్రకటనలో "అఖిల ఐ. సి. ఎస్. ఉద్యోగి రిటైరు కావడానికి 1980 వరకు ఆగాలి. వీరి వల్ల సోషలిజం వక్రమార్గాలు పడుతున్నది. కాపున వీరిని బలవంతంగా రిటైరు 'చేయిస్తే సరి పోతుంది" అనడం గమనార్హం.

రాజకీయ నాయకులు, ముఖ్యంగా పాలకుల పాక్షిక స్వప్రయోజనాల సాధనకు ప్రభుత్వ శాఖలను వాడడం ఐ. ఏ. ఎస్. క్యాడరు అంగీకరింతరేమో తెలియదు; రేపు ఐ. ఏ. ఎస్. ఆనవసరమనవచ్చు. ఇంతెందుకు "క్వాలిఫైడ్ క్యాడరు" ఉద్యోగాలలో వుండకూడనవచ్చు. కమ్యూనిస్టు దేశాలలోలాగ పార్టీ సభ్యులు, పార్టీ విధానాలకు కట్టుబడేవారు మాత్రమే పరిపాలన శాఖలలో వుండాలి. వారికి కావలసిన అర్హతలు, పార్టీపై వారికున్న నమ్మకాల విషయంలో పార్టీ సర్టిఫికేటు ఇస్తుంది. దాని ఆధారంతో వారు ప్రభుత్వ శాఖలను నింపుతారు. పోటీ కాంగ్రెసు నాయకులకు కొత్తగా విషం ఎక్కిస్తున్న సోషలిస్టు మోజులో ఏమి కోరుతున్నారో వారికి తెలియకపోయినా, "కమిటెడ్ సివిల్ సర్వీసు" అంటే పైనచెప్పిన అర్థం తప్ప ఇతరం కానేరదు.

ప్రజాస్వామ్యంలో వీధిన్న పార్టీల పరిపాలన తప్పదు ఈనాడు అధికారంలో వుండే పార్టీ రేపు ప్రతిపక్షం కావచ్చు. అనేక విధిన్న మిశ్రమ ప్రభుత్వాలు తప్పవు.

శ్రీ
జి. సి. కొండయ్య

అంటేకాదు— కేంద్రంలో ఒక పార్టీ ప్రభుత్వం వుండే రాష్ట్రాలలో దానికి విరుద్ధమైన పార్టీలు అధికారంలో వుండవచ్చు; వుంటున్నాయి. కాపున "కమిటెడ్ ఉద్యోగులు" అంటే వీరు ఎవరికి ఏ పార్టీకి కమిట్ కావాలి? కాంగ్రెసువారు అధికారంలో వున్నచోట వారికి, వారికి వ్యతిరేకులు ఉన్నచోట వారికి అధికారులు "కమిట్" కావాలన్నమాట. కేంద్రంలో ఇందిరా కాంగ్రెసు కమిటీకి అయితే, బెంగాల్‌లో అతివాద కమ్యూనిస్టులకు, కేరళలోమితవాద కమ్యూనిస్టులకు, ఒరిస్సాలో స్వతంత్ర పార్టీకి, మద్రాసులో డి. యం. కె. కి, పంజాబులో అకాలీలకు, ప్రభుత్వ ఉద్యోగులు "కమిట్" కావాలన్న మాట!

బెంగాల్ ఉదంతం

దీని ఫలితం ఎలావుంటుందో ఊహించడం కష్టం కాదు. ఇప్పుడు అధికారంలో వున్న పార్టీకి "కమిట్" అయిన ఉద్యోగులు ఆ పార్టీ స్థానంలో మరొక పార్టీ అధికారానికి వచ్చినపుడు, ఈ ఉద్యోగులను తొలగించవలసైన జరగాలి. లేని పక్షంలో ఆ ఉద్యోగులు ఆ పార్టీకి వ్యతిరేకంగా చేయక తప్పదు. కారణం"కమిటెడ్" ఉద్యోగులు. "కమిటెడ్" ఉద్యోగుల రాజ్యం ఎలా ఉంటుందో చిన్న తరహాలో బెంగాల్ వెల్లడిస్తుంది. మిశ్రమ మంత్రి వర్గంలో చేరిన కమ్యూనిస్టులు పోలీసులను, సెక్రటేరియట్ ఉద్యోగులలో చాలా మందిని వారి పార్టీ పద్ధతులకు అనుకూలంగా'కమిట్' చేయించగలిగారు. ఫలితం ఒకే ప్రభుత్వంలో వున్న ఇతర పార్టీల ఉత్తదుపులను అధికారులు వాటించక పోవడం. "పోలీసులు నా ఉత్తర్వులను పాటించడం లే"దని బెంగాల్ ముఖ్యమంత్రి బహిరంగంగా చెప్పుకున్నాడు. ప్రజాస్వామ్యయంలో అధికారులు చట్టానికి కట్టుబడాలి. అధికారానికి వచ్చిన పార్టీ చట్ట సమ్మతంగా తన కిష్టానాన్ని అమలు జరపడానికి కృషిచేస్తుంది. కార్యక్రమం వరకు చట్టానికి లోబడి అధికారులు విధిగా పనిచేయాలి. పార్టీ రాజకీయాలతో వారికి పనిలేదు. వారికి కొన్ని అభిప్రాయాలున్నా, వాటిని పరిపాలనా నిర్వహణలో చొప్పించకూడదు. అలా చేయడానికి చట్టం అంగీకరించదు.

కాపున ఎన్ని పార్టీలు అధికారంలో నుంచి మారినా పరిపాలనా యంత్రం తలక్రిందులు కాదు. ప్రజాస్వామ్యంలో వుండే విశిష్టతయే అది. పార్టీలు విఫలమై అర్థక పరిపాలన ఏర్పడినా ప్రభుత్వ యంత్రం పనిచేస్తూనే వుంటుంది

దీనికి మారుగా "కమిటెడ్" ప్రభుత్వ శాఖలంటే అవి అన్నిటికి అన్వయించాలి గదా! ముందు సివిల్ సర్వీసు ఉద్యోగులు, తర్వాత పోలీసులు, అటుపైన సైన్యం ఈ శాఖలన్నీ అధికారంలో వున్న పార్టీకి అంకితమైనప్పుడు న్యాయ స్థానాలు స్వతంత్రంగా పనిచేయలేవు. కాపున కమిటెడ్ జ్యుడీషియరీ" ఏర్పడాలన్న మాట. ఇలా స్వతంత్రంగా, పార్టీ రహితంగా, నిస్పక్షపాతంగా రాజ్యాంగ చట్టానికి కట్టుబడి పనిచేయవలసిన ప్రభుత్వ శాఖలు ఒక పార్టీకి కమిట్ అయిపోయినపుడు ప్రత్యర్థి అభివాయాలకు, ప్రతిపక్ష రాజకీయాలకు స్థానం వుండదు.

ఒక రాజకీయ పార్టీ మొత్తం ప్రభుత్వ శాఖలను అది పవిత్రమనినమ్మినదానికి కమిట్‌చేయించినపుడు భిన్నాభిప్రాయాలకు అవకాశం అదృశ్యమై ఏకపక్షవాదమే సత్యమని అందరూ అంగీకరించాలి. దీనిని కాదనడం అంతఃకలహానికి దారితీస్తుంది. అంతేకాదు అనేక భిన్న పార్టీలు వివిధ రాష్ట్రాలలో అధికారంలో వుండి వీటికి సంబంధం లేని పార్టీ కేంద్రంలో అధికారంలో వుండడం అట్టే కాలం ఎట్టి పరిస్థితులలో కుదరదు. ఆయాపార్టీలకు "కమిట్" అయిన వివిధ రాష్ట్రాల ప్రభుత్వాల మధ్య, రాష్ట్రాలకు కేంద్రానికి మధ్య కమిటెడ్ విధానాలకోసం సంఘర్షణ తప్పదు.

ఏకపక్ష నియంతృత్వానికే రాచబాట

కాపున ఈ కమిటెడ్ ప్రభుత్వ శాఖలు అనే వినాదం ఏకపక్ష నియంతృత్వానికి అయినా దారితీయాలి, లేక ఈ పోకడను అదిలోనే అణచివేసి పరిపూర్ణ ప్రజాస్వామ్యానికైనా అవకాశం కల్పించాలి. లేకపోతే, ఎటూగాని అయోమయ పరిస్థితి, అరాజకాలకు దారితీస్తుంది. ఇవి రాజకీయ పార్టీలకు మాత్రమే సంబంధించిన సమస్యకాదు. ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు, భవిష్యత్తుకు సంబంధించిన సమస్య.

కాపున నేటి కేంద్ర ప్రభుత్వం మైనారిటీ పార్టీదై ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తుల పద్ధతులతో అధికారాన్ని రక్షించుకొని దానిని శాశ్వతం చేసుకొనడానికి ప్రయత్నిస్తున్నది. అలా చేసుకొనడానికి పైచెప్పిన వక్రమార్గాలకు పూనుకుంటుందేమోనని అనుమానాలు వారి నిత్య ప్రకటనలలోను, ప్రవర్తనలోను బయల్పడుతున్నవి. ఈ రాజకీయ పార్టులు ఎన్నికైనప్పుడు ప్రాథమిక హక్కులు రద్దు, అత్యధిక చట్టసమ్మత హక్కు రద్దు. "కమిటెడ్" పరిపాలనా శాఖలు" తమ ధ్యేయమని ప్రజలముందు పెట్టి ఎన్నికైనవారు కాదు.

కాపున ఇప్పుడు అట్టి చారిత్రిక, ప్రాథమిక కీలక విషయాలను నేటి పార్లమెంటులో ప్రవేశ పెట్టడానికి వీలు లేదు. ఈ విషయాలపై ప్రత్యేకంగా ప్రజాభిప్రాయాలు సేకరించవలసి వుంటుంది. అవసరమైతే రెఫరెండం. ప్లెబిసైట్ పెట్టి నిర్ణయించాలి. నేటి రాజ్యాంగచట్టం కలుగజేసిన హక్కులు తమను అశక్తులైనవి, తమ ఫలితవ్యం తమ కన్న రాజకీయ పార్టీలకు చక్కగా తెలుసు కాపున వారి చేతులలో సర్వస్వం పెట్టడానికి ప్రజలు ఇష్టపడితే అలాగే కానివ్వండి. కాపున ఈ విషయాలను ప్రజాభిప్రాయానికి వదలకుండా నేటి పార్టీల అధికార కుట్రలకువదలి అదే ప్రజాభిప్రాయమని ముద్ర వేయడం ప్రమాదకర పరిస్థితులకు దారితీయడ మవుతుందని గుర్తించడం ఎంతయినా అవసరం.

సింథటిక్ మందుల ఫ్యాక్టరీలో సమ్మె

శాసనసభలో కార్మిక మంత్రి వివరణ

హైదరాబాద్, మార్చి 16 సింథటిక్ మందుల ఫ్యాక్టరీలో పనివారల వివాదాన్ని లేబర్ బోర్డు నివేదించిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం ఫ్యాక్టరీలో సమ్మెను నిషేధించినదని కార్మిక శాఖ మంత్రి శ్రీ జి. సంజీవరెడ్డి నేడు శాసనసభలో చెప్పారు.

ప్రతిపక్ష నాయకుడు ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానానికి సమాధానమిస్తూ శ్రీ సంజీవరెడ్డి అదనపు వేతనాల మొత్తం ఎంత చెల్లించాలన్న సమస్యపై కార్మికులకు, యాజమానులకు మధ్యవాగిన సంప్రతింపులు విఫలమైనవని చెప్పారు.

నెలకు రు. 25 లు అదనంగా ఇవ్వడానికి మేనేజిమెంటు సిద్ధపడిందని, అయితే పనివారలు రు 30—40లు అదనంగా ఇవ్వాలని కోరారని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

అందుచేత వివాదాన్ని కోర్టు తీర్పుకు నివేదించామన్నారు.

తరువాత రవాణా శాఖ మంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్య శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు(కమ్యూనిస్టు)ప్రశ్నకు సమాధానమిస్తూ, ఆర్. టి. సి. పనివారల సంఘానికి మేనేజిమెంటుకు పరస్పర సంప్రతింపులు జరుగుతున్నాయని, ఎరియర్స్ కరం కుదరగలదనే ఆశాభావం వెలిబుచ్చారు.

పాత కాంగ్రెస్ నుంచి శ్రీ జి.జి. మెహతా రాజీనామా

అహ్మదాబాద్, మార్చి 16— ప్రముఖ ప్రతిపక్ష కాంగ్రెస్‌వాది శ్రీ జి. జి. మెహతా పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామాచేసి, గుజరాత్ అసెంబ్లీ నుంచి జరిగే రాజ్యసభ ఎన్నికలలో నామినేషన్ దాఖలు చేశారు.

సమిష్టిగా ఆత్మశక్తిని నిర్ణయించడానికి ప్రతిపక్షాల మధ్య అంగీకారం కుదిరితే తాను తన నామినేషన్ ఉపసంహరించుకొనగలనని ఆయన చెప్పారు.

ఇనాస్కాంత ఉప ఎన్నికలలో శ్రీ ఎస్. కె. పాటిల్‌కు ఆపకాశ మివ్వడానికి శ్రీ మెహతా పోటీ నుంచి వైదొలగుకున్న సంగతి పాఠకులకు గుర్తు వుండి వుంటుంది.

జనవాక్యం

శ్రీ నేదునూరి గంగాధరం రచనల ప్రచురణావశ్యకత

కవులను, పండితులను గౌరవించినంతగా, ఆదరించినంతగా వాఙ్మయ సేవకులను, సంకలనకర్తలను గౌరవించి, ఆదరించకపోవడం తెలుగువారికే చెల్లినదేమో!

కీర్తిశేషులు శ్రీ వీరేశలింగం ఆర్థికబలంలో ఉత్తేజితులై, మానవల్లి రామకృష్ణకవి శిష్యులై, వేటూరి ప్రభాకరశాస్త్రివంటి ఉద్దండులతోతిరిగి, శ్రీ తాపీ ధర్మారావువంటి పెద్దల సూచనలను గ్రహించి, శ్రీపాద, చెళ్ళపిళ్ళలకు అభిమానపాత్రులై, అపారమైన సాహిత్యసేవ—చేవగలది—చేసి, వాసికెక్కి యావజ్జీవితాన్ని వాఙ్మయసేవకే అంకితంచేసిన వారు శ్రీ నేదునూరి గంగాధరం.

నవ్యవాఙ్మయమందు ప్రజావాఙ్మయం ఒక ముఖ్యమైన శాఖ. తన గొప్పకృషితో ఆ శాఖను ఫలవంతంచేసి వున్నవ లక్ష్మీనారాయణ ప్రభృతులలో అగ్రస్థానంగాంచిన విశిష్టవ్యక్తి శ్రీ గంగాధరం.

బెంగాల్, తదితర రాష్ట్రాల నుంచేకాక, కొందరు అన్యదేశ భాషావేత్తలు కూడ వచ్చి సందర్శించి ఆయన జానపద వాఙ్మయ సేవను ఆశ్చర్యచకితులయ్యేవారు.

ఒకటా, రెండా — చేలకొలదిగా జానపద గేయాలను ఆయన సేకరించారు. నానుడులు, సామెతలు, జాతీయాలు, విశేషపు సామెతలు, లోకోక్తులు శ్రీల పాటలు వంటివే కాక, అనేక చారిత్రక విషయసేకరణ ఆయన చేశారు.

సుమారు వంద రకాల అటల వివరాలు ఆయన కూర్చిన "అటలు-వాటలు" పుస్తకంలో లభ్యపడుతాయి.

ఆయనకు తెలుగు జాతి ఋణపడివున్నది.

ఇతికి వుండగనే అటువంటి వ్యక్తి పంచి చెట్లలను చూడకొనవలసినంతగా చూడకోని తెలుగు జాతి దౌర్భాగ్యాన్ని ఏమన గలం?

ఆయన బాగోగులను పటించుకోకపోయినా, మిగిలిన ఆయన అముద్రితాల గురించి అయినా పట్టించుకొని పదిల పరచాలి.

ఏనుగు సూర్యనారాయణ,
రాజమండ్రి—1

టైప్ మిషన్‌పై పన్ను

టైప్ మిషన్‌ను విలాస వస్తువుగా ప్రభుత్వం పరిగణించి ఎక్సయిజ్ సేల్స్‌టాక్సు రూపంలో ప్రభుత్వం ఎన్నులు విధించి టైప్ ఇన్‌స్టిట్యూట్లపై పెద్ద దెబ్బతీసింది.

సామర్థ్యమే ప్రధానంగా పరిగణింపబడే ఈ రోజులలో ఇటు ప్రభుత్వపు ఎనులతుగాని, ప్రయివేటు ఎనులతుగాని టైపుమిషన్ నిత్యావసర వస్తువుగా గుర్తించ బడుతున్నది. ఇది నిర్వివాదమైన అంశం.

ఒకటిగాని రెండుగాని టైపు మిషన్లులేనిదే ఏ ఆఫీసు సమగ్రమైనది అనిపించుకోదు.

ఇటువంటి పరిస్థితిలో టైపు మిషన్‌ను విలాస వస్తువుగా పరిగణించడం మాని ఎన్నును రద్దుచేయ వలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

కె. ఎస్. రామానుజం,
తిరుపతి.

చేనేత పరిశ్రమ దుస్థితి

చేనేతపరిశ్రమకు గత ఆరునెలలుగా పత్తు విడుదలకాక మాంద్యం ఏర్పడినది. ప్రస్తుతం నూలు, రంగు, రసాయనాల రేట్లు విపరీతంగా పెరిగినందున చాలా కష్ట పరిస్థితులు ఏర్పడి బట్ట ఉత్పత్తి రేట్లు విపరీతంగా పెరిగి ఉత్పత్తి చేయడానికి వీలు కాక, విడుదలకు అవకాశం లేక వ్యాపారం స్తంభించిపోయినది.

ప్రభుత్వాధికారులు చేనేత పారిశ్రామికుల స్థితిగతులపై వాస్తవికతను ఎరిగి తగిన సద్దుబాట్లు చేయడానికి అవసరమైన చర్యలను వెంటనే తీసుకోవలసినదిగా కోరుతున్నాను.

లేదంటే చేనేత కేంద్రాలలో అందోళన కార్యక్రమాలను చేపట్టవలసివస్తుందని విజ్ఞప్తి చేస్తున్నాను.

గోలి వీరాంజనేయులు,
ప్రధాన కార్యదర్శి, గుంటూరు జిల్లా
ప్రతిపక్ష కాంగ్రెసు, మంగళగిరి.

బెనారస్ యూనివర్శిటీ నిరవధికంగా మూసివేత

విద్యార్థుల అల్లరుల కారణంగా చర్య: వైస్-ఛాన్సలర్ రక్షణకు పోలీసుల ప్రవేశం

వారణాసి, మార్చి 16—

ఈ రోజు తెల్లవారుఝామున కొంతమంది విద్యార్థులు అల్లర్లకు, బలప్రయోగానికి దిగిన ఫలితంగా బెనారస్ హిందూ యూనివర్శిటీని కాలనిర్ణయం లేకుండా మూసివేశారు.

యూనివర్శిటీ హాస్టల్స్‌ను వెంటనే ఖాళీ చేయవలసిందిగా విద్యార్థులను అధికారులు కోరారు.

యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్ డాక్టర్ కె. ఎల్. శ్రీమాలిని, తదితర సీనియర్ అధికారులను రక్షించేందుకు పోలీసులు యూనివర్శిటీ ఆవరణలోకి ప్రవేశించారు.

ఆవరణలో వున్న వైస్-ఛాన్సలర్ నివాసానికి, తదితర ముఖ్య సంస్థలకు పోలీసులు కాపలాకాస్తున్నారు.

50 మందికి పైగా విద్యార్థులు వైస్-ఛాన్సలర్ లాడ్జిని గతరాత్రి చుట్టుముట్టారు. ఇద్దరు విద్యార్థులను సస్పెండ్‌చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులను,మరొక విద్యార్థిని సంతాయిషి కోరుతూ ఇచ్చిన నోటీసును వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ ఆయనను ఘెరావ్ చేశారు.

వైస్-ఛాన్సలర్ లాడ్జి కిటికీతలుపులను విరగ్గొట్టారు. టెలిఫోన్ సంబంధాలు తెంచివేశారు. ఇతర అస్తిపాస్తులకు కూడా నష్టం వాటిల్లజేశారు. లాడ్జికి విద్యుత్ పేడతామని కూడా బెదరించారు.

నిన్న సాయంత్రం యూనివర్శిటీ ఆవరణలో జరిగిన ఒక హత్యాప్రయత్నం సందర్భంగా కొంతమంది విద్యార్థులపై అధికారులు క్రమశిక్షణా చర్య తీసుకోవడంతో ఈ గొడవంతా ప్రారంభమైంది. ఆ ఘటనలో గాయపడ్డ వ్యక్తి బయటవ్య కి. అతణ్ణి అపస్మారక స్థితిలో యూనివర్శిటీ ఆస్పత్రికి చేర్చారు.

మద్రాసులో పాలెస్టర్ సైబర్ ఫ్యాక్టరీని నెలకొల్పడానికి బొంబాయికి చెందిన ఒక ప్రయివేట్ కంపెనికి ఇండియా ప్రభుత్వం లైసెన్సు మంజూరు చేసినట్టు తమిళనాడు పరిశ్రమల మంత్రి శ్రీ ఎస్. మాధవన్ తెలియజేశారు.

చెరకు ధర చెల్లింపు : మిల్లర్ల వెఖరి

శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరణ

హైదరాబాద్, మార్చి 16— చెరకుకు కేంద్రం నిర్ణయించిన ధరను ఉత్పత్తిదారునికి చెల్లించవలసిందిగా ప్రభుత్వం చక్కెర మిల్లులను పత్తిడిచేయజాలదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు.

ఈ విషయంలో ప్రభుత్వం అసహాయ స్థితిలో వున్నదని ఆయన అన్నారు.

ధరను నిరయించడం కాని, రైతులకు సరిగా చెల్లించని చక్కెర మిల్లులపై సరియైన చర్య తీసుకొనే విషయంలో కాని రాష్ట్ర ప్రభుత్వానికి అధికారాలు లేవని, అందువల్ల ప్రస్తుత దశలో రాష్ట్రప్రభుత్వం చేసేది "దళారి వ్యాపారం" వలె ఉన్నదని ఆయన అన్నారు.

పెద్ద చక్కెర మిల్లులు రైతులకు కేంద్రం నిర్ణయించిన ధరలను చెల్లించడం లేదన్న విషయం సభలో శ్రీ సి.పి.కె. రావు ప్రస్తావించారు.

ఈ ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, కొన్ని మిల్లులు ఉత్పత్తిదారులతో చేసుకొన్న ఒప్పందాన్ని ఉల్లంఘించినట్టు అంగీకరించాడు.

శ్రీయుతులు ఎ. భాస్కరరావు, టి. వి. ఎస్. చలపతిరావు, కె. గోవిందరావు ప

కంబోడియా, వియత్నాంగ్‌ల సమావేశం

హాంగ్‌కాంగ్, మార్చి 16— తమ సమస్యల గురించి చర్చించే నిమిత్తం వియత్నాంగ్, కంబోడియా ఫెనాంపెన్‌లో సమావేశం జరపనున్నట్లు ఉత్తర వియత్నాం వార్తాసంస్థ వెల్లడించింది.

ఈ నిర్ణయాన్ని కంబోడియా విదేశాంగ మంత్రి తెలియజేశారని ఈ వార్తాసంస్థ ప్రకటించింది.

ఈజిప్టు స్థావరాలపై ఇజ్రాయెల్ విమానదాడి

టెల్‌అవీవ్, మార్చి 16— ఇజ్రాయెలీ జెట్ విమానాలు నిన్న సూయెజ్ కెనాల్ ప్రాంతంలోని ఈజిప్టు సైనిక స్థావరాలపై ఒక గంటసేపు వరుసగా దాడి జరిపినట్టు ఒక సైనిక ప్రతినిధి చెప్పారు.

తమ విమానాలన్నీ సురక్షితంగా తిరిగి వచ్చినట్టు ఈ ప్రతినిధి వివరించారు.

అమెరికాలోని ఇజ్రాయెల్ రాయబారి ఇక్కడి మంత్రివర్గ సమావేశంలో వాషింగ్టన్ వైఖరి గురించి వివరించారు.



విజయవాడలో జరిగిన లయన్స్ డిస్ట్రిక్టు మహాసభలో ప్రసంగిస్తున్న శ్రీ షౌకాత్ ఖాన్

హిందూస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్
విశాఖపట్టణం-5
(భారత ప్రభుత్వపు యాజమాన్యము)

మా ఎలక్ట్రానిక్ డాటా ప్రోసెసింగ్ శాఖలో పనిచేయుటకు ఒక సిస్టమ్స్ అనలిస్ట్ (Systems Analyst) ఉద్యోగమును మంచి శారీర దాఢర్యత కలిగిన భారత జాతీయులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

జీతపు స్కేలు: రు. 600–40–800 EB–40–1000 మరియు కంపెనీ రూల్సు ననుసరించి డియర్‌నెస్ అలవెన్సు

వయస్సు: 30 సంవత్సరముల లోపు

అర్హతలు: ముఖ్యమైనవి: స్టాటిస్టిక్స్‌లో బాచ్లర్డ్ అక్కౌంటెంట్ లేదా కాస్ట్ అండ్ వర్క్సు అక్కౌంటెంట్ లేదా పోస్టు గ్రాడ్యుయేటు లేదా దానికి సమానమైనవి లేదా ఇంజనీరింగ్‌లో గ్రాడ్యుయేటు.

అనుభవము: పెద్ద ఇంజనీరింగ్ ఆర్గనైజేషన్‌లో బాధ్యతగల స్థానములో కనీసం 3 సంవత్సరములు. బ్రోడక్షన్ ప్లానింగ్, కంట్రోలు, ఫైనాన్షియల్ అక్కౌంటింగ్, ఇన్‌వెంటరీ, పేరోల్ వగైరా అప్లికేషన్ ఏరియాస్‌లో మేన్యుయల్ నుంచి ఎలక్ట్రానిక్ డాటా ప్రోసెసింగ్ కన్‌వర్షన్ ప్రాసీజర్సు అభ్యర్థి విజయవంతంగా చేయకల్గాలి.

IBM–1401 కంప్యూటరుపై ప్రోగ్రామింగ్ పరిపూర్ణమైన జ్ఞానము. రిసెర్చి/వర్క్‌స్టడీ/షెర్ట్ టెక్నిక్‌లలో ఆపరేషన్స్ జ్ఞానము అదనపు అర్హత అయివున్నది.

ఈ లైనులో దీర్ఘకాల అనుభవమున్న అభ్యర్థుల విషయంలో వయోపరిమితి సడలింపబడును. అత్యధిక అర్హతలు కలిగిన అభ్యర్థికి అత్యధిక ప్రారంభపు వేతనము యివ్వబడును. ఉద్యోగము తాత్కాలికము, కాని కొనసాగబడవచ్చు. సెలక్టు కాబడిన అభ్యర్థి వెంటనే డ్యూటీలో చేరిపోవలయును.

ప్రావిడెంటు ఫండ్, గ్రాట్యుటీ మరియు మెడికల్ సౌకర్యములు వగైరా కంపెనీయొక్క రూల్సు ననుసరించి యివ్వబడును.

సెలక్టు కాబడిన అభ్యర్థి కంపెనీలో కనీసం మూడు సంవత్సరాల కాలము పని చేయుదునని తెలియపర్చుతూ అగ్రిమెంటు వ్రాసి యివ్వాలి. మరియు డ్యూటీలో జాయిన్ అయ్యేముందు ఫిజికల్ ఫిట్‌నెస్‌కోసం కంపెనీయొక్క మెడికల్ ఆఫీసరుచే మెడికల్ పరీక్ష చేయించుకోవాలి.

ఇంటర్వ్యూకు పిలువబడిన అభ్యర్థులకు తక్కువ రూటుపై సెకండ్ క్లాసు రైల్వే టార్జీలు రానూ పోనూ యివ్వబడును.

షెడ్యూల్డు కులము/షెడ్యూల్డు జాతికి సంబంధించిన అభ్యర్థులకు యితర విషయంలో సమాన ప్రాధాన్యత యివ్వబడును.

గవర్నమెంటు/క్వాసీ గవర్నమెంటు అండరటేకింగ్స్/ఇనిస్టిట్యూషన్స్‌లో పని చేయుచున్నవారు, వారి పై అధికారులద్వారా వారి దరఖాస్తులు పంపుకోవాలి.

పేరు, వయస్సు, పుట్టినతేదీ, అర్హతలు మరియు అనుభవము తెలియపరుస్తూ సాదా కాగితంపై వ్రాసిన దరఖాస్తులు సర్టిఫికేట్లు మరియు సెర్టిఫికేట్లతోపాటు చీఫ్ పర్సనల్ ఆఫీసర్, హిందూస్థాన్ షిప్‌యార్డు లిమిటెడ్, గాంధీగ్రాం, విశాఖపట్టణం–5 వారికి 31–3–1970 తేదీనాటికి అందేలా పంపాలి.

అనుబంధం
నోటీసు

దిగువ తెలియపర్చబడిన మునిసిపాలిటీలకు తగిన షరతులు, నిబంధనల ననుసరించి రాష్ట్ర ప్రభుత్వ గ్యారంటీపై వాటర్ సప్లయి మరియు మురుగు నీటి ఎత్తకాలకు గాను 1166 సంవత్సరములో లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారు అప్పులు ఇచ్చియుండుటవలననూ; ఫండ్‌లు ఎరిమితి చేయుటకు అప్పులు తీసుకొన్న తేదీల నుండి 25 సంవత్సరములు పూర్తి అయిన తర్వాత తిరిగి ఒకే మొత్తంగా చెల్లింపులు చేయవలసిన మరియు సంవత్సరమునకు 6¾% చొప్పున వడ్డీ ప్రతి అరు మాసాలకు చెల్లించేట్లు గాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము తమకు ఆదేశించుటచేత నిబంధనలు షరతులమేరకు పైన తెల్పిన అడ్వాన్సు చేయబడిన అప్పులు చెల్లింపు జరిగేట్లుగా మునిసిపాలిటీలు కూడా ఆ షరతులకు సమ్మతించుటవలననూ;

వాయిదాలపై అప్పులు చెల్లింపు జరిగేట్లు వున్న విధానము లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారు మార్చుకొనుటకు నిర్ణయం తీసుకొని, యిప్పటికి డబ్బు తీసుకొన్న మునిసిపాలిటీలు వాయిదాలపై చెల్లింపు విధానము రాష్ట్ర ప్రభుత్వము ఒప్పుదల అవునా, కాదా అని తెలుసుకొని – తిరిగి చెల్లింపు మరియు ఎరిమితిపండు గ్యారంటీ డీడ్‌లో చూపబడు తిరిగి చెల్లింపు మరియు ఎరిమితి పండు విషయమై వున్న నిబంధనల ప్రకారం సప్లిమెంటల్ గ్యారంటీ డీడ్ యివ్వవలసి వున్నందునను;

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియావారు సలహామేరకు మార్పుచేయబడిన ప్రొసీజరు ప్రకారము అప్పులు తిరిగి చెల్లించుట ప్రయోజనకారి కాగలదని తెల్పుతూ ఆయా మున్సిపాలిటీలలో సంప్రతించినవారి సమ్మతము తీసుకొని లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియావారికి తెలియపర్చునందునను;

ఇపుడు, ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టం, 1965 యొక్క సెక్షను 131 యొక్క సబ్‌సెక్షన్ (3) ననుసరించి రాగల అధికారాల ప్రకారము, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియావారి నిర్ణయం ప్రకారము అప్పులు ఒకే మొత్తంగా చెల్లించేట్లు మరియు వడ్డీ అరుమాసముల కొకసారి చెల్లింపు జరిగేట్లు నిధులు పరిమితచేయుటలో G. O. Ms. No. 764 M. A. dated 29–7–1966 ప్రకారము అనెక్చర్ I లోని (d), (e) మరియు (f) నిబంధనలు, షరతులు ప్రకారము ఆంధ్రప్రదేశ్ గవర్నరు, 28–7–1967 నుండి రాష్ట్ర ప్రభుత్వము అమలుపరచవలయునని తెలియపర్చదమైనది.

సెక్షను ఆఫీసరు.

మునిసిపాలిటీ పేరు	తీసుకొన్న అప్పు మొత్తము (రు. లక్షలలో)
1. అమలాపురం	10.00
2. భీమవరం	15.75
3. ఏలూరు	11.75
4. కర్నూలు	5.34
5. పిర్మల్	8.46
6. నెల్లూరు	20.00
7. రాజమండ్రి	10.00
8. సూర్యాపేట	9.72
9. తాడిపత్రి	7.50
10. తెనాలి	6.00
11. విజయవాడ	33.00
12. విజయనగరం	2.48
మొత్తం	140.00

సెక్షన్ ఆఫీసరు

గుజరాత్‌లో మెజారిటీ ప్రభుత్వాన్ని పడగొటే ప్రయత్నాల ప్రతిఘటన
—కాంగ్రెసు కార్యకర్తల దృఢనిశ్చయం

అహమ్మదాబాద్, మార్చి 16—

గుజరాత్‌లో ప్రగతిశీలమైన, సుస్థిరమైన ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి చేస్తున్న ప్రయత్నాలను ఎదుర్కొనాలన్న దృఢసంకల్పాన్ని వెల్లడిస్తూ ఇక్కడ జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సదస్సు ఏకగ్రీవంగా తీర్మానించింది.

ప్రస్తుత మంత్రివర్గాన్ని పడగొట్టగలమని కొన్నివర్గాలు బెదరింపులు చేస్తున్న దృష్ట్యా గుజరాత్‌లో ఏర్పడిన రాజకీయపరిస్థితి గురించి ఈ సదస్సు దాదాపు అరు గంటలపాటు చర్చించింది.

గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ బ్రహ్మకుమార్ భట్ తీర్మానాన్ని ప్రతిపాదించారు.

ఆర్గనైజేషన్ కాంగ్రెసు నాయకుడు శ్రీ మురార్జీ దేశాయ్, ముఖ్యమంత్రి శ్రీ హితేంద్ర దేశాయ్, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వజుభాయ్ షా రాష్ట్ర ప్రభుత్వాన్ని కూలద్రోసే యత్నంలో స్వతంత్ర పార్టీ బలపరుస్తున్న రూలింగ్ కాంగ్రెసు పార్టీ ధోరణిని నిశితంగా విమర్శించారు.

వ్యవసాయ మంత్రి శ్రీ తాకూర్‌భాయ్ దేశాయ్, కేంద్ర మాజీ వాణిజ్య మంత్రి శ్రీ మనుభాయ్ షా, ఆరోగ్యమంత్రి శ్రీ పతేసింహ రావ్ గైక్వాడ్ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి చేస్తున్న యత్నాలను దృఢనిశ్చయంతో ఎదుర్కొనాలని కాంగ్రెసు కార్యకర్తలకు ఉద్బోధించారు.

కాంగ్రెసు ఆమోదించిన ప్రజాస్వామ్య, సోషలిస్టు సిద్ధాంతాలను పరిరక్షించాలని వారు కోరారు.

మెజారిటీ ప్రభుత్వాన్ని కూలద్రోయడం ద్వారా, లేక డబ్బు ఇవ్వగలమని ఆశపెట్టి, మెజారిటీని తగ్గించడం ద్వారా కాక సహజమైన ప్రజాస్వామ్య పద్ధతిలో ఏ ప్రభుత్వంలోనైనా మార్పును సాధించిన పక్షంలో తమకు ఎట్టి అభ్యంతరం వుండబోదని శ్రీ మురార్జీ దేశాయ్ స్పష్టం చేశారు.

ఇట్టి సవరీత ధోరణి ఉత్తరప్రదేశ్‌లో ప్రారంభమైంది. గుజరాత్‌కు కూడా వ్యాపించే సూచనలు కానవస్తున్నవని ఆయన అన్నారు.

ఆర్గనైజేషన్ కాంగ్రెసుకు మెజారిటీగల రాష్ట్రాలలో ప్రభుత్వాలను పడగొట్టడానికి రూలింగ్ కాంగ్రెసు ప్రయత్నిస్తున్నదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి గుజరాత్‌కు వచ్చినప్పుడు ఇంగ్లీష్ భాషాబోధనపట్ల గుజరాత్ ప్రభుత్వ విధానాన్ని గురించి ప్రస్తావించారని, కాని, డి.ఎం.కె. లేదా మార్క్సిస్టులు అధికారంలో వున్న రాష్ట్రాలలో ఆమె ఆ విషయాన్ని గురించి ఏమీ మాట్లాడలేకపోయారని శ్రీ దేశాయ్ విమర్శించారు.

ఆర్గనైజేషన్ కాంగ్రెసు వాళ్లు మెజారిటీని తగ్గించి, మిశ్రమ ప్రభుత్వాన్ని ఒప్పుకొనేటట్టు చూడగలమని కొన్నివర్గాలు విశ్వసిస్తూ వుండవచ్చునని, అయితే గుజరాత్ కాంగ్రెస్ ఏ విధంగానైనా అధికారాన్ని అందిపెట్టుకొని వుండాలని అనుకోవడం లేదని, గుజరాత్ కాంగ్రెసు సోషలిస్టు సిద్ధాంతాలకు పూర్తిగా కట్టుబడి వుండగలదని ఆయన అభిప్రాయపడ్డారు.

ముస్లింలను, హరిజనులను, ఆదివాసులను రెచ్చగొట్టడానికి కొందరు రూలింగ్ కాంగ్రెసు నాయకులు చేస్తున్న ప్రయత్నాలను ఆయన గర్హించారు.

శ్రీ వజుభాయ్ షా మాట్లాడుతూ మెజారిటీ ప్రభుత్వాన్ని పడగొట్టే ప్రయత్నాలను గుజరాత్ ప్రజలు, కాంగ్రెసు వాదులు సహింపబోరని ఉద్ఘాటించారు.

ఆరోగ్య మంత్రి శ్రీ పతేసింహ రావ్ గైక్వాడ్ మాట్లాడుతూ గాంధినగర్ మహాసభలో ప్రీవిపర్వులను రద్దుచేయాలని తీర్మానించినప్పటికీ ఆర్గనైజేషన్ కాంగ్రెసులో వుండిపోవడానికే తాను నిశ్చయించుకున్నట్టు ప్రకటించారు.

(శ్రీ బ్రహ్మకుమార్ భట్ ప్రసంగిస్తూ ముగ్గురు లేదా నలుగురు కాంగ్రెసు ఎం. ఎల్. ఏ. లు వీలిపోయినప్పటికీ, పార్టీకి మెజారిటీ వుండగలదని చెప్పారు.)

స్థలము అమ్మకము

మద్రాసు సిటీలో గిండీ స్టేషనుకు దగ్గరగా వున్న వాల్టేరీ రోడ్డులో రాజభవన్, రేసు కోర్సుల కెదురుగా 39,600 చదరపు గజముల స్థలము అమ్మకమునకు సిద్ధముగా యున్నది. ఇప్పు నిర్మించుటకుగాని, పరిశ్రమలు స్థాపించుటకుగాని అన్నిసౌకర్యములతో కూడుకున్న చక్కని స్థలము. వివరములకు దిగువ చిరునామాకు వ్రాయండి. Apply To: Mr. U. L. SUKUMAR. PostBox 92. Visakhapatnam-1.

హిందూస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్
(భారత ప్రభుత్వపు యాజమాన్యము)

గాంధీగ్రాం – విశాఖపట్టణం

ఇండియా

అమ్మకమునకు

1–4–1970 నుంచి 31–3–1971 వరకు రేటు కంట్రాక్టు ఎద్దతిపై ఖాళీ 5 గాలన్ల పెయింట్ డిమ్ములు (అర్డనరీ), రు. 5/– లకు (తిరిగి ఇవ్వబడినవి) హిందూస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్: విశాఖపట్టణం–5 వారికి చెల్లింపు జరిగేలా క్రాస్ చేయబడిన పోస్టలుఆర్డరు పంపి టెండరు డాక్యుమెంట్లు పొందవచ్చును.

సి. యస్ ఆర్ ఆంజనేయులు,
కంట్రోలర్ ఆఫ్ మెటీరియల్.

వర్గీకృత ప్రకటన
వేలం ప్రకటన

పలిదేవర్లపాడు గ్రామ పంచాయతీ

నర్సాపురం తాలూకా పలిదేవర్లపాడు గ్రామ పంచాయతీ పూరదెర్వులోని 60 తుమ్మచెట్లు కొట్టుకొనుటకు 27–3–70 వ తేదీ సాయంత్రము 2 గంటలకు గ్రామ పంచాయతీ ఆఫీసువద్ద నర్సాపురం తహసీల్దారు వారి సమక్షమున బహిరంగముగ వేలం వేయబడును. పాట పాడతలచినవారు పంచాయతీ నియమించిన డిపాజిట్టు చెల్లించి పాటలో పాల్గొనవచ్చును. పాట షరతులు పాటకాలమందు తెలుసుకొన గోరెదను.

15–3–70 అత్తోట తిరుపతయ్య సర్పంచ్.

కాశ్మీర్ అసెంబ్లీ ప్రొరోగేషన్‌పై అబ్దుల్లా వ్యాఖ్య

న్యూఢిల్లీ, మార్చి 16— 1953 లో తన అరెస్టు తర్వాత గైకొన్న అక్రమ చర్యల పర్యవసానమే కాశ్మీర్‌లో జాతీ పరిణామాలని షేక్ అబ్దుల్లా మొన్న ఇక్కడ చెప్పారు.

రాష్ట్ర శాసనసభను ప్రొరోగ్ చేయడంపై షేక్ వ్యాఖ్యానిస్తూ, కేంద్రం ఎప్పటికైనా పరిస్థితులను వాస్తవిక దృష్టితో పరిశీలించి, ప్రజలు స్వేచ్ఛగా ఓటు చేయడానికి అనుమతించాలని. తన దృష్టిలో రద్దుచేసిన ప్రాథమిక హక్కులను వారికి సంతరింపజేయాలని పేర్కొన్నారు.

రెఫరెండర్‌కు తమప్రతినిధులను స్వేచ్ఛగా ఎన్నుకోడానికి అనుమతించినట్టయితే రాష్ట్ర సమస్యలు పరిష్కారం కాగలవని షకీరా విలేకరులతో మాట్లాడుతూ శ్రీ షేక్ అన్నారు.

శ్రీ అబ్దుల్లా విజ్ఞప్తికి ప్రధాని నిరాకరణ

న్యూఢిల్లీ, మార్చి 16—కాశ్మీర్‌లో తాను త్వరలో జరుపబోతున్న ఒక సదస్సులో పాల్గొనేందుకు పాకిస్తాన్ అక్రమిత కాశ్మీర్‌లోని కొంతమంది వ్యక్తులకు అనుమతి యివ్వవలసిందిగా శ్రీ షేక్ అబ్దుల్లా చేసిన విజ్ఞప్తిని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి త్రోసివుచ్చారు.

రాష్ట్ర వ్యవహారాలలో కేంద్రం జోక్యం
శ్రీ అశోక్ మెహతా విమర్శ

హైదరాబాద్, మార్చి 16—రాష్ట్ర వ్యవహారాలలో జోక్యం కలిగించుకోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని కేంద్రం హాస్యాస్పదంగా చేస్తున్నదని మాజీ కేంద్రమంత్రి శ్రీ అశోక్ మెహతా నిన్న ఇక్కడ చెప్పారు.

రాష్ట్రంలో రెండు రోజులపాటు పర్యటించిన తరువాత విజయవాడ నుంచి ఢిల్లీ వెళ్తూ ఇక్కడ బేగంపేట విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు.

ప్రస్తుతం వున్న ఆయుధాలకు తోడుగా కేంద్రప్రభుత్వం నూతన ఆయుధాన్ని తన ఆయుధాగారంలో చేర్చిందని, అధికార కాంగ్రెసు స్థితి అస్తవ్యస్తంగా వున్న, రాష్ట్ర శాసనసభలను ప్రొరోగ్ చేయడమే ఈ నూతన ఆయుధమని ఆయన చెప్పారు. ఈ విషయంలో కాశ్మీర్‌ను ఆయన ఉదాహరణగా చెప్పారు.

గుజరాత్‌లోని కాంగ్రెసు ప్రభుత్వాన్ని, ఒరిస్సాలోని మిశ్రమ ప్రభుత్వాన్ని కూలద్రోయమని అధికార కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జగజీవన్‌రామ్ చేస్తున్న ప్రచారాన్ని శ్రీ మెహతా విమర్శించారు. అయితే, ఆ రెండు విషయాలలోను ఆయనజయప్రదం కాలేదని శ్రీ మెహతా చెప్పారు. ఆ రెండు రాష్ట్రాలలోను ప్రభుత్వాలు సురక్షితంగా వున్నాయన్నారు. తన కిష్టంలేని రాష్ట్ర ప్రభుత్వాలను కూలద్రోయడానికి కేంద్రం తన అధికారాలను దుర్వినియోగం చేస్తున్నదని ఆయన ధ్వజమెత్తారు.

"నాపై విచారణకు సంసిద్ధమే"
తూర్పు గోదావరి జిల్లా కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షుని ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 16 తనపై చేసిన ఆరోపణలను ఖండించి, విచారణకు తాను సిద్ధంగా ఉన్నానని తూర్పు గోదావరి జిల్లా కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షుడు శ్రీ చల్లూరి సత్తిరాజు నిన్న ఒక ప్రకటనలో తెలియజేశారు.

శ్రీ సత్తిరాజుపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరుపుతామని, అతనిపై వచ్చిన ఆరోపణలలో వదవ వంటు రుజువైనా చర్య తీసుకుంటామని గత వారంలో శాసనసభలో మంత్రి వాగ్దానం చేశారు.

ఈ విషయాన్ని సావధాన తీర్మానం ద్వారా శ్రీ బి. రత్నసభాపతి శాసనసభలో లేవనెత్తారు.

టెండరు సమస్యను గురించి మంత్రి చేసిన ప్రకటన, తప్పు త్రోవపట్టించేదిగా ఉందని, ఆ టెండరును రద్దుచేయమని ప్రెసిడెంటు ప్రతిపాదించారని శ్రీ సత్తిరాజు తన ప్రకటనలో తెలియజేశారు.

శ్రీ రత్నసభాపతి కూడా అనేక అక్రమ ప్రకటనలు చేశారని కూడా శ్రీ సత్తిరాజు తెలియజేశారు.

ఆ విషయం గురించి వివరిస్తూ శ్రీ సత్తిరాజు, గత నవంబరులో వచ్చిన తుపాను వల్ల వచ్చిన నష్టం గురించి ప్రభుత్వానికి సొసైటీ విజ్ఞప్తి చేసిన విషయం స్పష్టంగానే వుందనిచెప్పారు. తుపానుకు అనేక గిడ్డంగులపైనవున్న జింకు రేకులు కొట్టుకుపోయాయని, వేలాది ఎరువులు, ధాన్యం బస్తాలు నీటిలో మునిగిపోయాయని కార్యవర్గం భావించింది. సుమారు 2.5 లక్షల రూపాయల నష్టముందని కమిటీ అంచనా వేసింది. ఆ నష్టాన్ని భర్తీచేయవలసిందని కార్యవర్గం ప్రభుత్వాన్ని కోరింది. ఇదేమీ రహస్యంగా చేసింది కాదు. మార్కెటింగ్ శాఖ డిప్యూటీ రిజిస్ట్రార్ వివారణ కూడా జరిపారు అని శ్రీ సత్తిరాజు తన ప్రకటనలో తెలియజేశారు.

సొసైటీ బిజినెస్ మేనేజరు నిజాయితీగల వ్యక్తి కాదు. ఆయనను వెంటనే బదిలీచేయాలని రిజిస్ట్రారుకు విజ్ఞప్తి చేసినట్టు ఆయన తెలియజేశారు.

చేసిన ఆరోపణలలో వదవవంటు రుజువైనా చర్య తీసుకుంటామని మంత్రి ఇచ్చిన హామీలను ప్రస్తావించి, అది ముందుగానే ఏర్పరచుకున్న అభిప్రాయమైనప్పటికీ, జిల్లాలోకాని, ఇతరచోట్ల కాని వున్న కోపరేటివ్ సొసైటీ లన్నింటికి ఇదే సూత్రాన్ని వర్తింపజేస్తే, తాను మంత్రి సూచనను ఆహ్వానిస్తానని శ్రీ సత్తిరాజు తెలియజేశారు.

ఎక్స్‌పో-70 లో ఇండియా పెవిలియన్
విశేషంగా ప్రేక్షకులను ఆకర్షిస్తున్నదట

సెన్సీ హిల్స్ (ఒకాసా), మార్చి 15— నేడే ప్రజలకొసం తెరువబడిన ఎక్స్‌పో ఎగ్జిబిషన్‌ను చూడడానికి వస్తారనుకొన్న ప్రేక్షకులలో మూడవవంతు సుమారు రెండున్నర లక్షలమంది సందర్శించినట్టు అధికార వర్గాలు లండనాలు చేశాయి.

"సమన్వయంతో పురోగమనం" అన్న అంశంపై ఈ ఎగ్జిబిషన్‌లో ఇండియా పాల్గొన్నది. ఈ పెవిలియన్ కూడా ప్రేక్షకులను విశేషంగా ఆకర్షించింది.

పెవిలియన్ నుంచి వెళ్లిపోయే ప్రేక్షకుల నుంచి "ఆటోగ్రాఫ్" (ఏర్పాట్లు) తీసుకొంటున్నట్టుగా గాంభీరంగా ఒక తెల్లపులిని నిలబెట్టారు.

దాదాపుగా పెవిలియన్‌లో ఫొటోలు తీసుకొన తగినవాటిలో ఈ పులి విశేష ఆకర్షణ కాంచింది.

షో రూము ప్రారంభము

17-3-70 మంగళవారం సా॥ 4 గం॥లకు

డిస్ట్రిబ్యూటర్సు : ప్యారీ లిక్కర్సు

మరియు

అన్ని రకముల లిక్కర్సు, వైన్సు, బీరు హోల్‌సేలు మరియు రిటైలుగా అమ్మబడును. మా షో రూములో చల్లని బీరు విక్రయించబడును.

సర్కార్ వైన్ స్టోర్సు

షో రూము
పల్లభాయి వీధి, సంతచెర్వు పద్ద,
కాకినాడ-1.

ఆఫీసు మరియు గోడవున్
ప్రేజరుపేట.
కాకినాడ-1.

టెలిగ్రామ్సు : "SHIP YARD" విశాఖపట్టణం

టెలిఫోను : 228 (4 లైనులు)

హిందూస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్
(భారత ప్రభుత్వ యాజమాన్యము)

గాంధీగ్రాం — విశాఖపట్టణం — ఇండియా

దిగువ తెలియపర్చబడిన పనులకు సీలువేసిన టెండర్లు హిందూస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్, గాంధీగ్రాం పోస్టు: విశాఖపట్టణం–5 వారిచే కోరబడుచున్నవి.

పని పేరు	సెట్టు ఒకటికి టెండరు పేపర్ ఖరీదు	ఎర్నెస్టు మనీ డిపాజిట్	టెండరు పేపర్లు ఏ తేదీ నుండి లభించునది	టెండరు పేపర్లు ఇచ్చుటకు తుది గడువు	టెండర్లు స్వీకరించుటకు ఆఖరి తేదీ
1. వర్క్‌షాపుపై ప్రీ ఫాబ్రికేషన్ కొరకు అదనపు బే నెం. 1					
ఎ) ఫౌండేషన్స్ మరియు ఫ్లోరింగ్	రు. 45/–	రు. 4,400/–	6–4–70	20–5–70	22–5–70
బి) స్ట్రక్చరల్ స్టీల్‌వర్కు మరియు ఎ. సి. షీటు రూఫింగ్	రు. 60/–	రు. 20,000/–	6–4–70	20–5–70	23–5–70

పూర్తి వివరములకు 25–3–70 తేదీ ఇండియన్ ట్రేడ్ జర్నల్‌లోని ప్రకటన చూడవచ్చును

అమెరికన్ నౌక కంబోడియాకు మళ్లింపు
సిబ్బంది తిరుగుబాటు చర్య కావచ్చునని వాషింగ్టన్ రక్షణశాఖ ప్రకటన

వాషింగ్టన్, మార్చి 16—

అమెరికా నుంచి థాయ్‌లెండ్‌కు ఆయుధాలను సరఫరా చేస్తున్న ఒక అమెరికన్ నౌకను సిబ్బంది కంబోడియాకు మళ్ళించినట్టు ఇక్కడి రక్షణ శాఖ ప్రకటించింది.

ఇది సిబ్బంది తిరుగుబాటు చర్య కావచ్చునని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రయివేట్ నౌక అయిన "కొలంబియా ఈగిల్", సిహనౌక్ విల్లేరేవు పట్టణానికి సమీపంలో నిలిచివున్నట్టు తమ విమానాలు కనుగొన్నాయని రక్షణ శాఖ ప్రతినిధి చెప్పారు.

39 మంది నౌకా సిబ్బందిలోను 24 మంది చిన్న పడవలలో అంతర్జాతీయ జలాలలో తిరుగుతూ వుండగా అమెరికాకు చెందిన మరొక నౌక సిబ్బంది వారిని తమ నౌక మీదికి చేర్చారు.

కొలంబియా నౌక కెప్టెన్ బాంబు చూపి బెదిరించి నౌకను కంబోడియా జలాలలో కి మళ్ళించినట్టు 24మంది తెలియజేశారట.

అయితే ఈ వార్తలు "ప్రాథమిక వార్త"లని, "అసమగ్రమైన"వని అమెరికన్ రక్షణ శాఖ ప్రతినిధి వివరించారు.

ఇది ఇలా వుండగా 'కొలంబియా ఈగిల్' విడుదల కోసం సంప్రతింపులు ప్రారంభించినట్టు రక్షణశాఖ వెల్లడించింది. పానం పెన్‌లోని అమెరికన్ ఎంబసీ, కంబోడియా ప్రభుత్వంతో సంప్రతిస్తున్నదని, సహకారం కోసం అర్థించిందని వారు తెలిపారు.

"కొలంబియా ఈగిల్" లోని సిబ్బంది మొత్తం అమెరికన్స్ అవునో కాదో సరిగా తెలియడం లేదు.

పశ్చిమాసియా సమస్యకు పరిష్కార మార్గం
సమితి సాధించగలదన్న నమ్మకం పోయిందని జోర్డాన్ రాజు ప్రకటన

రావల్పిండి, మార్చి 16—

పశ్చిమాసియాలో శాంతి పునరుద్ధరణ కృషిలో ఐక్యరాజ్య సమితి ప్రపంచ దేశాలు విజయం సాధించగలవన్న నమ్మకం పోయిందని జోర్డాన్ రాజు హుస్సేన్ అన్నారు.

పాకిస్తాన్‌లో మూడురోజుల పర్యటన ప్రారంభదినమైన నిన్న అరబ్ రాజ్యాలకు తమ సిద్ధతప్రకటిస్తూ ప్రెసిడెంటు యాహ్యాఖాన్ చేసిన వాగ్దానానికి సమాధానమిస్తూ ఆయన ఇలా అన్నారు:

"నాకు ఐక్యరాజ్య సమితిపట్ల విశ్వాసం పోయింది. కాని ఆశ చావలేదు."

జోర్డాన్‌కు పాకిస్తాన్ సైనిక సహాయం గురించి ప్రస్తావించి ఆయన ఇలా అన్నారు:

"దేవుడి దయవల్ల పాకిస్తాన్‌లోని మా సోదరులు మాకు సంపూర్ణ తోడ్పాటునిస్తున్నారు. జోర్డాన్‌లోని తమ సోదరులతో శుభాలు కలనీ కృషిచేస్తున్నవారికి నా ధన్యవాదాలు".

సైనిక పటాలాన్ని ఒకదానిని జోర్డాన్‌కు తరలించినట్టుగా వచ్చిన వార్తలను లోగడ పాకిస్తాన్ ఖండించి వున్నది. అయితే పశ్చిమాసియాలోని సైనికులకు శిక్షణనిస్తూ తమ సేనలు కొన్ని అక్కడ వున్నట్టు అంగీకరించింది.

"అరబ్ ప్రపంచానికి శాశ్వత ప్రశాంతి తీసుకురావడంలో ఐక్యరాజ్యసమితి ప్రపంచ రాజ్యాలు విజయం సాధించగలవని ఒకప్పుడు నమ్మేవాడిని. ఆశమాత్రం ఇప్పటికీ వున్నది" అని ఆయన అన్నారు.

ఇజ్రాయెల్ వైఖరి మూలాన అక్రమించిన భూభాగాన్ని వదలకనే ఉద్దేశంలేనట్టు కనబడుతున్నదని ఆయన అన్నారు.

సిరియా లక్ష్యాలపై ఇజ్రాయెల్ దళాల దాడి

టెల్‌అవీవ్, మార్చి 16 – లెబనాన్ సరిహద్దులోని సిరియా సైనిక లక్ష్యాలపై ఇజ్రాయెల్ విమానాలు దాడిచేసినట్టు డమాస్కస్ రేడియో ప్రకటించింది.

ఈ దాడి సందర్భంగా అయిదుగురు సిరియన్ సైనికులు మరణించినట్టు, 14 మంది గాయపడినట్టు ఆ ప్రకటనలో తెలిపారు.

అపహరించబడిన జపాన్ రాయబారి విడుదల

సాంటాడొమింగో, మార్చి 16— గెరిల్లాలచే అపహరించబడి, నిర్బంధించబడిన జపాన్ కాన్సుల్ జనరల్ నొబూరు ఒబాచి నాలుగు రోజుల తరువాత నిన్న విడుదల పొందారు. అయనను డొమినికన్ ప్రభుత్వం మెక్సికోకు పంపివేసింది.

ఒకూచిని విడుదల చేయడం నుంచి తప్పించుకోడానికి డొమినికన్ ప్రభుత్వం అయిదుగురు రాజకీయ ఖైదీలను విడుదలచేయవలసి వచ్చింది.

ప్రత్యామ్నాయ ప్రభుత్వ స్థాపనకు మార్క్సిస్టుపార్టీ సంసిద్ధత

ముగురు బంగ్లా కాంగ్రెసు మంత్రుల రాజీనామాలకు గవర్నర్ ధవాన్ ఆమోదం

కలకత్తా, మార్చి 15—

ముఖ్యమంత్రి సలహాను పురస్కరించుకొని ముగురు బంగ్లా కాంగ్రెసు మంత్రుల రాజీనామాలను గవర్నర్ అంగీకరించినట్టుగా రాజభవన్ ప్రకటించింది.

బెంగాల్‌లో ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటుకు మార్క్సిస్టు పార్టీ సంసిద్ధతను ప్రకటించింది.

మార్క్సిస్టు పార్టీ ఏర్పరిచే ఎటువంటి ప్రత్యామ్నాయ ప్రభుత్వంలోనూ చేరడాలమని ఎనిమిది పార్టీలు ప్రకటించాయి.

గవర్నర్ శ్రీ ధవాన్‌తో శ్రీ జ్యోతిబసు కూడా చర్చలు జరిపారు.

జ్యోతిబసు ప్రకటన

కలకత్తా, మార్చి 15— పశ్చిమ బెంగాల్‌లో ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలసిందని కోరినట్లయితే, అసెంబ్లీలో పెద్ద పార్టీ అయిన మార్క్సిస్టుపార్టీ సిద్ధం కాగలదని ఉపముఖ్యమంత్రి, మార్క్సిస్టు పార్టీ నాయకుడు శ్రీ జ్యోతిబసు నేడిక్కడ అన్నారు.

బ్రిగేడ్ పెరేడ్ గ్రౌండ్స్‌లో మార్క్సిస్టు పార్టీ నేడు ఏర్పాటుచేసిన సభకు అధ్యక్షత వహిస్తూ, "అసెంబ్లీలో మాకు మెజారిటీ వున్నదని నిరూపిస్తాము" అని ఆయన అన్నారు.

రాష్ట్రంలోరాష్ట్రపతిపాలనవిధించవలసిన అగత్యం లేదని మార్క్సిస్టుపార్టీ నాయకుడు శ్రీ జ్యోతిబసు అన్నాడు.

పెద్దదిగా వున్న ఒకే ఒక పార్టీ తమదే అయినందువల్ల "ప్రజలకోసం ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే హక్కు మాకు వున్నది. ఇతర భాగస్వామ్య పార్టీల సహకారం కోరుతాము" అని ఆయన పేర్కొన్నారు.

విజ్ఞప్తిని అంగీకరించకపోతే ప్రమాదం

గవర్నరు శ్రీ ధవాన్ తమ వాట్ విజ్ఞప్తిని అంగీకరించగలరన్న ఆశాభావాన్ని శ్రీ జ్యోతిబసు ప్రకటించారు.

ఒకవేళ గవర్నర్ అంగీకరించకపోతే రాష్ట్రానికి 'ప్రమాదం' రెచ్చిపెట్టగలమని మార్క్సిస్టు నాయకుడు చెప్పాడు.

ఆపెక్షికంగా ఫ్రంట్ ప్రాగ్మాటిక్ పార్టీలు అనువంటి ప్రభుత్వాన్ని కొనసాగించే దాన్ని స్వీకరించకపోతే ఆ ప్రభుత్వం ఎడిపోతుందని, రాష్ట్రపతి పాలన అవసరం వస్తుందని, అదయినా కొత్త ఎన్నికలు జరపడానికి నెల, రెండు నెలల పటికి కొనసాగుతుందని శ్రీ జ్యోతిబసు అన్నాడు.

యునైటెడ్ ఫ్రంట్‌లోని కొన్ని వామపక్షపార్టీలు అభివృద్ధి నిరోధక పార్టీలతో కలసి ప్రత్యామ్నాయ కూటమిని ఏర్పాటుచేయడానికి యత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారు.

మార్క్సిస్టు పార్టీని మినహాయించి, మినీ ఫ్రంట్ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడానికి సహకారం కోసం బంగ్లా కాంగ్రెసు ఎనిమిది పార్టీలను అడిగింపని, తమ అంచనా ప్రకారం కమ్యూనిస్టులు, మరికొన్ని పార్టీలు "ఇంకా సమయం రాలేదు" కనుక అందుకు అంగీకరించలేదని ఆయన పేర్కొన్నాడు.

బంగ్లా కాంగ్రెసు వైదొలగిన తరువాత ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఎందుకు ఏర్పాటుచేయకూడదో తనకు అర్థం కావడంలేదని శ్రీ జ్యోతిబసు అన్నారు.

ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం అసలు మార్క్సిస్టులకు ప్రధాన మంత్రి, గవర్నర్ శ్రీ ధవన్ కల్పించగలరా? అన్న ఆయన మాటన్ని మార్క్సిస్టుపార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ ప్రమోద్‌దాస్ గుప్తా వ్యక్తపరచారు.

ముగురు మంత్రుల రాజీనామాలు ఆమోదం

ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ సలహాపై బంగ్లా కాంగ్రెసుకు చెందిన ముగురు మంత్రుల రాజీనామాలను గవర్నర్ శ్రీ ధవాన్ అంగీకరించినట్టు రాజభవన్ నేడు ప్రకటించింది.

రాజీనామాలు ఇచ్చిన మంత్రుల పేర్లు. శ్రీయుతులు సుశీల్ కుమార్ ధారా, దారు మిహిర్ సర్కార్, భబతోష్ సొరేన్.

వీరి మంత్రిత్వ శాఖలను ముఖ్యమంత్రికి అప్పగించినట్టు కూడా రాజభవన్ ప్రకటించింది.

ఫార్వర్డ్‌బ్లాక్ నిర్ణయం

కాంగ్రెసుపార్టీలో ప్రత్యక్షమైన లేదా పరోక్షమైన మద్దతుతోగాని లేదా కేంద్ర ప్రభుత్వం, గవర్నర్‌లతో లాలూచీపడిగాని, మార్క్సిస్టులు మైనారిటీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే నిమిత్తం ఎటువంటి ప్రయత్నమైనా చేస్తే తాము వ్యతిరేకించగలమని పశ్చిమబెంగాల్ అఖిలభారత ఫార్వర్డ్‌బ్లాక్ నేడు ప్రకటించింది.

రాష్ట్ర కార్యవర్గం నేడిక్కడ సమావేశమై ఒక తీర్మానం చేస్తూ ప్రెంట్ సుశాసనదాడికి ఇంకా ప్రయత్నాలు చేయవచ్చునని పేర్కొన్నది.

ఈ స్థితిలోనైనా మార్క్సిస్టులు, బంగ్లా కాంగ్రెసు తమ నిర్ణయాలను పునఃపరిశీలించి సంక్షోభ పరిష్కారానికి పూర్వపు బ్లాకు ఇచ్చిన సలహాలను పాటించాలని కూడా కోరింది.

అధికార కాంగ్రెసు నిర్ణయం

తూర్పుబెంగాల్ అధికార కాంగ్రెసు పార్టీ

మహారాష్ట్ర, మైసూర్ సరిహద్దు సమస్యపై నిర్ణయం తీసు

ప్రధాని ఇందిర వివరణ

బెంగుళూరు, మార్చి 15— మహారాష్ట్ర మైసూరు సరిహద్దు సమస్యపై అందరికీ సాధ్యమైనంత తక్కువ అసంతృప్తి కలిగే విధంగా పరిష్కారం కనుగొనడానికి ప్రయత్నం జరుగుతున్నదని ప్రధాని శ్రీమతి ఇందిర నేడిక్కడ ప్రకటించారు.

వివాదంపై వైఖరి ఏమిటని అడుగగా "అందరిని తృప్తి పరచేటట్టుగా నిర్ణయం చేయలేము కనుక సాధ్యమైనంత తక్కువ అసంతృప్తి కలిగే విధంగా నిర్ణయం కనుగొనడం అవసరం" అని ఆమె వివరించారు.

విమానాశ్రయం వద్ద ఆదరాదరగా ఏర్పాటుచేసిన ఒక విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ అలా అన్నారు.

తన పరిష్కారాన్నిగాని వివాదం ఎప్పుడు పరిష్కారమయ్యేదిగాని ఆమె చెప్పలేదు.

తూర్పు పాకిస్తాన్‌లో కార్మికులపై పోలీసు కాల్పులు

ఢాకా, మార్చి 15— తూర్పు పాకిస్తాన్ బోహూదాని గ్రామంలోని జనపనార ఫ్యాక్టరీ కార్మికులు సమ్మెచేస్తున్నారు. వారిపై పోలీసులు కాల్పులు జరుపగా ఒక వ్యక్తి మరణించినట్టు పోలీసుప్రతినిధి ఒకరు నేడిక్కడ తెలియజేశారు.

అధిక వేతనాలకోసం కార్మికులు ఈ నెల 11 నుంచి సమ్మె చేస్తున్నారు.

ఎన్. జి. ఓల పోరాటం

ఈ నెలలోనే జరగవచ్చునని శ్రీ శ్రీరాములు హెచ్చరిక

విజయవాడ, మార్చి 15— ఈనెలలోనే ప్రత్యక్ష పోరాటానికి సన్నద్ధం కావలసిందిగా ఎన్. జి. వో. ల నాయకులు శ్రీ శ్రీరాములు నేటిరాత్రి హెచ్చరించారు.

విహారంగసభలో ఆయన ప్రసంగిస్తూ ఈ పోరాటం ప్రజా ఉద్యమం రూపం ధరించవచ్చునని ఆయన అన్నారు.

బోలాలవద్ద రైలుపెట్టె దగ్ధం

హైదరాబాద్, మార్చి 15— బోలారం స్టేషనికు కొద్ది దూరంలో సికింద్రాబాద్‌కు వచ్చే రైలుపెట్టెను తెలంగాణా ఆందోళన కారులని అనుమానించే కొందరు తగలబెట్టారు.

రైలుగార్డు మంటలనుచూసి, రైలు ఆపివేశారు. రైలు ఆగుతున్నప్పుడు కొందరు యువకులు దూకి వారిపోవడం ఆయన చూశాడు.

ఎగుమతి వ్యాపారం జాతీయకరణ ప్రతిపాదన

అధికార కాంగ్రెసు రాజకీయ అవసరాల నిమిత్తం చేసిందని వాణిజ్యప్రముఖుల విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 15—

దేశంలోని ప్రముఖ వాణిజ్య పారిశ్రామిక ప్రతినిధులు నేడిక్కడ ప్రత్యేకంగా జరిపిన సమావేశంలో జాతీయకరణ విధానాన్ని ఇతర రంగాలకు కూడా విస్తరింపజేయాలన్న అధికార కాంగ్రెసు ప్రతిపాదనలను విమర్శించారు.

అఖిలభారత పారిశ్రామిక వాణిజ్య మండలుల సమాఖ్య అధ్యర్యంలో వారు సమావేశమయారు

ప్రధాన వ్యవసాయ ఉత్పత్తుల టోకు వ్యాపారాన్ని, పరిశ్రమలను ఉపయోగించే ముడిసరుకు దిగుమతులను స్వయంగా నిర్వహించాలని ప్రభుత్వం గైకొన్న నిర్ణయానికి తమ వ్యతిరేకతను తెలియచేయడానికి దేశంలోని వాణిజ్య, పారిశ్రామికవేత్తలు సంఘటితమైనారు.

ఇంకా సుమారు 15 రోజులలోగా ప్రభుత్వం ప్రకటించే నూతన పారిశ్రామిక విధానంలో ప్రభుత్వ వ్యాపారం విస్తరించగలదన్న భీతిని ప్రతినిధులు వ్యక్తం చేశారు.

ప్రతినిధులు నేడు రోజంతా చర్చలు జరిపారు.

అధికార కాంగ్రెసు తన బొంబాయి సమావేశంలో, వ్యవసాయ ఉత్పత్తుల టోకు వ్యాపారాన్ని జాతీయం చేయగలమని ప్రకటించింది.

"జాతీయకరణం విధానం ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా సమంజసంకాదు" అని ఈ సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు భావించారు.

ఈ విధానాన్ని రాజకీయ 'అవసరం'గా వారు అభివర్ణించారు.

సమాఖ్య అధ్యక్షులు శ్రీ బొదార్ ప్రారంభోపన్యాసం గావిస్తూ, రాజకీయాలలోని అలజడులవల్ల పరిస్థితులు విషమించాయని, "తీవ్రమైన సంస్కరణలు" పేరుతో పెక్కు అభిప్రాయాలు వెలువడుతున్నాయని అన్నారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ బాబూభాయ్ చినాయ్ చర్చను ప్రారంభించారు.

దేశంలోని దాదాపు అన్ని పార్టీలు నేడు ఒకదానిని మించి మరొకటి "అతివాద" ధోరణిని చూపడానికి పోటీ పడుతున్నాయని, పరిశ్రమలు, వాణిజ్యంపట్ల ఈ పార్టీల స్వరూపం ఎలావున్నా, ధోరణిలో మాత్రం ఏమంత మార్పు చూపడంలేదని ఆయన అన్నాడు.

ఈ సమావేశంలో ప్రసంగించిన వక్తలందరు పరిశ్రమలలో ఉపయోగించే ముడి సరకుల భారీ దిగుమతులను జాతీయం చేయాలన్న ప్రతిపాదనను విమర్శించారు.

శ్రీ సాదిక్ స్థానే కొత్త నాయకుని ఎన్నిక

కాంగ్రెసు అధిష్ఠానవర్గాన్ని మీర్‌ఖాసిం వర్గం కోరగలదట

న్యూఢిల్లీ, మార్చి 15—

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, ఇతర నాయకుల ముందు తన అనుయాయులైన శాసనసభ్యులను హాజరు పరచడానికి ప్రత్యర్థి కాశ్మీర్ కాంగ్రెసు నాయకులు సయ్యద్ మీర్‌ఖాసిం సన్నాహాలు చేస్తున్నారు.

ఇప్పటికప్పుడే 11 మంది శాసనసభ్యులు ఢిల్లీ వచ్చారు. వచ్చినవారిలో డిప్యూటీ స్పీకర్ కూడా వున్నారు.

ఒకటి, రెండు రోజులలో మరొక 20మంది శాసనసభ్యులు రావచ్చు. తరువాత సయ్యద్ ఖాసిం ఢిల్లీ వస్తారు. సయ్యద్ ఖాసిం ఢిల్లీ రావలసిందిగా ప్రధాని, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జగజీవన్‌రామ్‌లు కోరారు.

ఇక్కడకు వచ్చే 34 మంది శాసనసభ్యులు కొత్త నాయకుని ఎన్నుకొనడానికి స్వేచ్ఛ నివ్వవలసిందిగా అధిష్ఠాన వర్గాన్ని కోరగలరు.

వీరు ప్రధాని నాయకత్వంపట్ల, ఆమె సోషలిస్టు విధానాలపట్ల పూర్తి విశ్వాసాన్ని లోగడే ప్రకటించారు.

రాష్ట్ర శాసనసభలో అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించడం తమ ఉద్దేశంకాదని ప్రత్యర్థి కాంగ్రెసువర్గం ప్రముఖ నాయకుడు శ్రీ ఖషీర్ పేర్కొన్నారు.

అధికార పక్షం కాంగ్రెసు వైఖరులు

శ్రీ మురార్జీదేశాయ్ విమర్శ

అహమ్మదాబాద్ మార్చి 15— గుజరాత్‌లో స్వతంత్రపార్టీ ప్రభుత్వాన్ని తాము సమర్థించగలమని శ్రీ జగజీవన్ రామ్, తమ పార్టీ ఎన్నడూ స్వతంత్రపార్టీని సమర్థించదని ప్రధాని చేసిన ప్రకటనలు తనకు సంభ్రమాశ్చర్యాలు కలుగజేస్తున్నట్టు శ్రీ మురార్జీ దేశాయ్ వ్యాఖ్యానించారు.

ఈ పరిస్థితిని ఆలోచించవలసింది అధికారపక్షం కాంగ్రెసు, గుజరాత్ స్వతంత్ర పార్టేనని ఆయన అన్నారు.

రాజ్యసభకు కాంగ్రెసు అభ్యర్థులు

పార్లమెంటరీబోర్డు ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 15— ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నిక సంఘం సిఫారసు చేసిన నలుగురు రాజ్యసభ అభ్యర్థులను అధికార పక్ష కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు ఆమోదించింది.

కేంద్ర కార్మికమంత్రి శ్రీ డి. సంజీవయ్య, శ్రీ ఆదినారాయణరెడ్డి, శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణ, శ్రీ నారాయణరెడ్డిని అభ్యర్థులుగా నిర్ణయించారు.

383 కోట్ల మేరకు అనుబంధపు పద్దులు

1969-70 సంవత్సరానికి లోకసభలో ప్రతిపాదన

1969-70 సంవత్సరానికి 383 కోట్ల 16 లక్షల గ్రాంటును కోరుతూ నేడు లోకసభలో అనుబంధపు పద్దులు ప్రతిపాదించ బడినాయి.

న్యూఢిల్లీ, మార్చి 16—

రెవిన్యూ పద్దు కింద 91కోట్ల 36 లక్షలు, కాపిటల్ పద్దుకింద 26 కోట్ల 80 లక్షలు, అప్పులు, అడ్వాన్సులు తీర్చడానికి 265 కోట్లు కోరుతూ ప్రతిపాదనలు చేయబడినాయి.

రెవిన్యూ పద్దుకింద పెరుగుదలను 39 పద్దులు అప్రోప్రియేషనీలకు సరిపెట్టారు.

ఎక్సయిజు సుంకాలక్రింద తమ వాటా పెంపుదలవల్ల రాష్ట్ర ప్రభుత్వాలకు అదనంగా చెల్లించవలసిన 19 కోట్ల 11 లక్షలు, కొన్ని రాష్ట్రాల వార్షిక ప్రణాళికలకు గ్రాంట్ - ఇన్ - ఎయిడ్ రూపంలో ఇతోధిక ఆర్థిక సహాయం చేసే నిమిత్తం 15 కోట్ల 84 లక్షలు రెవిన్యూ పద్దు పెరుగుదలకు కారణమైనాయి.

అయితే రాష్ట్రాలకు గ్రాంట్—ఇన్—ఎయిడ్ రూపంలో ఇతోధిక ఆర్థిక సహాయం చేసేటప్పుడు అప్పులలో కోత విధించడం జరుగుతుంది.

ఫిడ్‌కార్పొరేషన్‌కు 11 కోట్ల 95 లక్షలు సబ్సిడీ ఇవ్వడానికికూడా అవకాశం కల్పించబడింది.

విజయవాడ స్టేట్ బ్యాంకి ఉద్యోగులపై దౌర్జన్య చర్యలు

రాష్ట్ర శాసనసభలో ప్రస్తావన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 16—విజయవాడలోని స్టేట్ బ్యాంకి ఉద్యోగులలో ఒక వర్గాన్ని కొట్టారన్న ఆరోపణ విషయం నేడు రాష్ట్ర శాసనసభలో ప్రస్తావనకు వచ్చింది.

శ్రీ నిహెచ్. రాజేశ్వరరావు, శ్రీ కె. గోవిందరావు ఈ సమస్యపై సావధాన తీర్మానాన్ని ప్రతిపాదించారు.

హోం శాఖ మంత్రి ఆ తీర్మానానికి సమాధానం చెబుతూ, "తమ ఓటులను నిర్వహిస్తున్నవారిని ఉద్యోగులలో ఒకవర్గంకొట్టినప్పుడు ప్రభుత్వం చూస్తూ వూరుకోదని" అన్నారు.

బ్యాంకు ఉద్యోగులలో రెండు వర్గాలు వున్నాయని, ఒక వర్గం "నిబంధనల మేరకు పని" ఉద్యమం ప్రారంభించి, రెండో వర్గంపై దౌర్జన్యచర్యలకు తలపడిందని హోంశాఖ మంత్రి చెప్పారు.

బ్యాంకు యజమానుల ఫిర్యాదునను సరించి పోలీసు ఈ విషయంలో జోక్యంకలిగించుకున్నారని మంత్రి చెప్పారు.

విద్యావంతుల ఉపాధికి ప్రత్యేక ఆర్థిక సంస్థ

ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు మంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 16—

నిరుద్యోగులైన విద్యావంతులకు "ఉపాధి కల్పన పథకాలు" అమలుకు తోడ్పడడానికి ఆర్థిక సంస్థను ఏర్పాటుచేయాలన్న సూచనను ప్రభుత్వం పరిశీలిస్తుందని, విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడు చెప్పారు.

విద్యార్థులపై జరిగిన చర్చను శ్రీ నరసింహారావు సమాధానంచెబుతూ ఈవిషయం తెలియజేశారు.

తలపెట్టిన ఈ సంస్థకు జాతీయంచేసిన బ్యాంకులు చేస్తానన్నసహాయాన్ని ప్రభుత్వం తీసుకుంటుందని మంత్రి అన్నారు, ఈ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం కొంతకాలంగా ఆలోచిస్తున్నదని. త్వరలోనే ఒకరూపం ఇవ్వడం జరుగుతుందని ఆయన చెప్పారు.

జిల్లాలలో ఆదర్శ విద్యా కేంద్రాలు

ఇతరులకు ఆదర్శంగా ఉండేటట్టు, విద్యా కేంద్రాలను ప్రతిపల్లెలోను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని శ్రీ నరసింహారావు చెప్పారు.

తెలంగాణాలో శిక్షణపొందని ఉపాధ్యాయుల శాతం 20 శాతం మాత్రమే ఉందని, వచ్చే మూడు సంవత్సరాలలో దీనిని లేకుండా చేస్తామని ఆయన చెప్పారు.

పాఠశాలల నుంచి ఉత్తీర్ణులై వచ్చినవారి అవసరాలు తీర్చడానికి కళాశాలలో బోధనా భాషగా ఇంగ్లీషును ప్రభుత్వం పరిమితం చేసిందని మంత్రి చెప్పారు. బోధనా భాషగా ఇంగ్లీషు పెంపుదలను నిరికివేస్తూ, ఇంగ్లీషు బోధనను పరిపుష్టం చేయడం ప్రభుత్వ విధానమని శ్రీ నరసింహారావు చెప్పారు.

సాంఘికశాస్త్రం సిలబస్ సవరణ విషయంపై శ్రీ మామిడిపూడి వెంకటరంగయ్య నివేదికను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని విద్యాశాఖ మంత్రి చెప్పారు.

ట్రయినింగ్ కళాశాలలో చేరడానికి. ఇంటర్మీడియట్ కనీస అర్హతగా నిర్ణయించే విషయం ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, వచ్చే విద్యాసంవత్సరంముందే ప్రభుత్వం ఒక నిర్ణయం చేస్తుందని ఆయన చెప్పారు.

తెలంగాణాకు అన్యాయం

అంతకు ముందు, తెలంగాణా ఐక్య సంఘటన సభ్యుడు శ్రీ పి. నరసింహారావు చర్చను ముగిస్తూ, తెలంగాణా ప్రాంతంలో తీవ్ర ఆందోళన జరిగిన తరువాత కూడా, విద్యా శాఖలో ఆ ప్రాంతానికి పెద్దఎత్తున అన్యాయం జరుగుతున్నదని ఆరోపించారు.

గత అక్టోబరు 10వ తేదీన నియమించిన 21 మంది గెజిటెడ్ ఇన్‌స్పెక్టర్లలోను, ఒక్కరిని మాత్రం తెలంగాణా నుంచి ఎన్నిక చేశారని, 28 మంది మిగిలిన ప్రాంతాల వారని, వారిలో 10 మంది శిక్షణ పొందనివారని ఆరోపించారు. విచిత్రమైన విషయమేమిటంటే, వారు ఎన్నిక అయ్యారు కాబట్టి హైదరాబాద్‌లోని ట్రెయినింగ్ కళాశాలలో శిక్షణ పొందనివారిని చేర్చుకోడానికి, ప్రాంతీయ కమిటీ అనుమతికి ప్రభుత్వం కోరుతున్నదని ఆయన చెప్పారు

ఇతర విశ్వవిద్యాలయాలతో పోల్చిచూస్తే సన్నూరు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యకొరకు తలసరి వ్యయం చాలా తక్కువని కూడా ఆయన చెప్పారు.

ఉస్మానియా ఎట్లు ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపర్చిస్తున్నదని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం ఉస్మానియా విశ్వవిద్యాలయానికి ఇస్తువలసిన మొత్తం 139.48 లక్షల రూపాయలుపుందని ఆయన చెప్పారు.

విద్యా బట్లను వెంటనే ప్రకటించాలని ఆయన వాదించారు.

చర్చకు మంత్రి సమాధానం ఇచ్చిన తరువాత, కోత తీర్మానాలను సభవారు తిరస్కరించి, బడ్జెట్లను ఆమోదించారు.

బీహార్ అసెంబ్లీలో గందరగోళం

(1 వ పేజీ తరువాయి)

అసెంబ్లీ భవనం ముందు ధరణ సాగిస్తున్న ఏడుగురు పంచాయత్ సేవకులను పోలీసులు అరెస్టుచేశారు.

పంచాయత్ సేవకులు వేతనాల హెచ్చింపుతోపాటు పెక్కు కోరికలు కోరుతూ ఈ ధరణ జరుపుతున్నారు.

బీహార్ లెజిస్లేటివ్ కౌన్సిల్ నేడు సమావేశం కాగానే ఎస్. ఎస్. పి. సభ్యుడు శ్రీ భోలాప్రసాద్ సింగ్ గవర్నర్ ప్రసంగం కాగితాన్ని చింపివేశారు. సంప్రతింపుల అనంతరం సభలోని అధికార, ప్రతిపక్ష సభ్యుల సలహామేరకు శ్రీ సింగ్‌పై చర్య తీసుకొనక్కరలేదని చెయిర్మన్ నిర్ణయించారు.

రామచంద్రాపురంలో బాపూజీ విగ్రహం ఆవిష్కరణ

బుచ్చిరెడ్డిపాలెం, మార్చి 16— మొన్న రామచంద్రాపురం గిరిజన గూడెంలో నెల్లూరు జిల్లా రెవిన్యూ ఆఫీసరు శ్రీ పి.ఎల్. సంజీవ రెడ్డి గాంధీజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు.

సభకు శ్రీ బెజవాడ దశరథరామిరెడ్డి అధ్యక్షత వహించారు.

ం. ఆర్. ఓ. 53 మంది యానాదులకు రూ. 5,300 ల ఇండ్ల నిర్మాణ గ్రాంటును పంచిపెట్టారు.

శ్రీ కోరాబత్తిన చిన్నయ్య కూడా సభలో ప్రసంగించారు.

బి. డి. ఓ. శ్రీ సి. ఎస్. ఆర్. ఆంజనేయులు తొలుత స్వాగతం పలికారు. చివరిలో శ్రీ ఎలంపల్లి కృష్ణమూర్తి వందన సమర్పణం చేశారు.

సింగరేణి గనుల కంపెనీ పరిస్థితుల పరిశీలనకు ఉన్నతాధికార సంఘం

—రాష్ట్రప్రభుత్వంచే నియామకం

హైదరాబాద్, మార్చి 16—

సింగరేణి గనుల సంస్థ పనిచేస్తున్న తీరుతెన్నులపై సమగ్ర పరిశీలనలు జరిపి సమీక్షించే నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రంతో సమాలోచించి, ఉన్నతాధికార సంఘాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

ఈ కమిటీకి రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్ నాయకత్వం వహిస్తారు.

ఈ కమిటీలో శ్రీ ఎస్. కె గురుస్వామి, శ్రీ ఆర్. గణపతి, శ్రీ ఎ. ఎస్. ఐన్జులు వున్నారు.

నేడిక్కడ వెలువడిన అసాధారణ గెజిట్‌లో ఈ కమిటీని నియమిస్తున్నట్టు ప్రకటించబడింది.

కంపెనీ చీఫ్‌అకౌంటెంట్ శ్రీ ఎ. సాంబశివరావు కమిటీ కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

కంపెనీ ఎర్రిదుల ఎరిశీలన గనులు పనిచేస్తున్న తీరుతెన్నులను సమగ్రంగా ఎరిశీలించడం, ప్రస్తుతం కొనసాగుతున్న విచారణామాలకు కారణమైన సంస్థలోను, సంస్థ బయట పని చేస్తున్న వారిస్థితులను గమనించడం, నివారణ చర్యలను సిఫారసు చేయడం ఈ కమిటీ బాధ్యత.

సాధ్యమైనంత అవరణాత్మకంగా త్వరలో నివేదికను సమర్పించవలసిందని ప్రభుత్వం ఆదేశించింది.

ఉపాధ్యాయుల సమ్మె

(1వ పేజీ తరువాయి)

దులు కలిగినట్టు ఆయన చెప్పారు.

కోర్కెలు

శిక్షించడానికి ఉద్దేశించిన చర్యలను, ప్రతికార చర్యలను ఉపసంహరించుకొని, ఈ చర్యలకు గురిఅయిన ఉద్యోగులను తిరిగి ఉద్యోగాలలో చేర్చుకోవాలని, వేతనాల స్కేళ్ళలో లోపాలను తొలగించాలని, వెయిటేజ్ సూత్రం మెరుగు పరచాలని డి. ఎ. లో ప్రావిడెంటుఫండ్ క్రింద తీసివేసిన భాగాన్ని తిరిగి చెల్లించాలని వేతనాలను హెచ్చించాలని. ఉద్యోగు లందరికి ఇంటిఅద్దె అలవెన్స్ ఇవ్వాలని, పర్సనల్ ఫైల్స్ ఎద్దతి తొలగించాలని కోరుతూ ఉద్యోగులు 25 నుంచి వారంరోజులపాటు సమ్మె కొనసాగిస్తారని ఆయన చెప్పారు.

మొత్తం 14 కోరికల సాధనకోసం ఈ సమ్మె జరుగుతున్నట్టు ఆయన చెప్పారు.

నిరవధిక సమ్మెకు ఉపాధ్యాయుల నిర్ణయం

ఇదే సమావేశంలో ఉపాధ్యాయసంఘాల సమైక్య కార్యాచరణ సమితి కన్వీనర్ శ్రీ పి. శ్రీరామమూర్తి మాట్లాడుతూ కొఠారి కమిషన్ సిఫార్సులను సక్రమంగా అమలు జరపవలసిందిగా కోరుతూ లక్షమంది ఉపాధ్యాయులు ఈ నెల 25వ తేదీ నుంచి నిరవధిక సమ్మె ప్రారంభించగలరని చెప్పారు.

సమైక్య కార్యాచరణ సమితి ఈ నెల 14, 15 తేదీలలో రెండు రోజులపాటు ఇక్కడ సమావేశమై అన్ని అంశాలను కూలంకషంగా చర్చించిన తరువాతనే ఈ నిర్ణయానికి వచ్చినట్టు ఆయన చెప్పారు.

మార్చి నాలుగవ తేదీన ప్రకటించిన కొత్త స్కేల్స్ కొఠారి కమిషన్స్, నెమినార్ సిఫార్సులకు సమానమైనవి కావని, ప్రక్క రాష్ట్రాల ఉపాధ్యాయుల స్కేల్స్‌తో పోల్చితే చాలా తక్కువ అని అందుకే తాము సమ్మె తప్పనిసరి యత్నించవలసిందిగా ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రెవిన్యూమంత్రి పరిజ్ఞానానికి పరీక్ష

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 16— రెవిన్యూ విషయాలలో తనకన్నా మాజీ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డికి పరిజ్ఞానం బాగా ఎక్కువన్న అభిప్రాయాన్ని రెవిన్యూ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి మరొకసారి వెల్లడించారు.

నేడు రాష్ట్ర శాసనసభలో ఒక ప్రశ్నకు ఆయిన సమాధాన మిస్తూ, తెలంగాణాలో సర్వే, సెటిల్‌మెంటు చేపట్టడం జరిగిందని చెప్పారు. అయితే, మరి ఏ చట్టం క్రింద ఈ సర్వే, సెటిల్‌మెంటు జరిపారు అని శ్రీ రామచంద్రారెడ్డి ఎత్తిచూపగా, శ్రీ తిమ్మారెడ్డి సమాధానం చెప్పలేకపోయారు.

సర్వే జరిపాలన్న నిర్ణయం 1959 లోనే తీసుకోవడం జరిగిందని, సభ్యులు కోరినట్టయితే దిపార్టుమెంటు వారు సర్వలు చేసిన 10 పేజీల నోటీసును చదువుతానని శ్రీ తిమ్మారెడ్డి అన్నాడు.

దానిపై స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అందుకొని యిలా అన్నారు.

"మీ ఎరిజ్ఞానాన్ని ఎరిశీలించడానికి శ్రీ రామచంద్రారెడ్డి ప్రయత్నిస్తున్నారు" అని అన్నారు.

స్వతంత్రపార్టీ, జన కాంగ్రెసుల పొత్తు

విఫలమయ్యే పరిస్థితి ఇంకా ఏర్పడలేదట

భువనేశ్వర్, మార్చి 15 — స్వతంత్ర పార్టీతో ఎన్నికలముందు పెట్టుకొన్న పొత్తును కాదనే పరిస్థితి ఏమీ ఏర్పడలేదని ఒరిస్సా జనకాంగ్రెసు నేడు ప్రకటించింది.

ఒరిస్సా మిశ్రమప్రభుత్వంలో స్వతంత్ర పార్టీకి జనకాంగ్రెసు భాగస్వామ్యంగా వుంటుంది.

"ఏ కొంది మందో పార్టీలు మారినందువల్ల" మిశ్రమ మంత్రి వర్గం రాజీనామా చేసే ప్రశ్న లేదంటూ పార్టీ కార్యవర్గం మొన్న ఒక తీర్మానం చేసింది. ఆ తీర్మానాన్ని బలపరుస్తూ జనకాంగ్రెసు నేడొక తీర్మానం చేసింది.

సంత్‌ఫతేసింగ్‌కు తిరిగి గుండెపోటు

జైనిమ, మార్చి 15— సంత్‌ఫతేసింగ్‌కు నేడు మరొకసారి గుండెపోటు వచ్చింది.

ఇక్కడకు సుమారు 50 కిలోమీటర్లదూరంలో ఒక గ్రామంలో సంత్ ఉన్నప్పుడు వుండగా గుండెపోటు వచ్చి స్పృహ కోల్పోయారు.

ఆ గ్రామంలోని ఆస్పత్రికి ఆతేసింగ్‌ను తీసికొనిపోయారు.

కడపటి వార్తలు వచ్చేవరకు ఆయన అపస్మారక స్థితిలోనే వున్నారు.

చేయాలన్న నిర్ణయానికి రాక తప్పలేదని శ్రీ రామమూర్తి విచారించారు.

ఉపాధ్యాయుల వేతనాల విషయంలో ముఖ్యమంత్రి వైఖరికి ఆయన విచారం వెలిబుచ్చారు.

పరిస్థితిని అవగాహన చేసుకొని సమ్మె తప్పించ యత్నించవలసిందిగా ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

గ్రామ ప్రాంతాలలో మంచినీటి కొరత నివారణ

మూడేళ్ళలో సాధ్యమని ముఖ్యమంత్రి విశ్వాసం

గుంటూరు, మార్చి 15 — ఈ రోజు మధ్యాహ్నం తుళ

కాకినాడలో స్టేడియం నిర్మాణానికి సన్నాహాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, మార్చి 16— తూర్పు గోదావరి జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యాన నిర్వహించబడిన అటల పోటీల సందర్భంలో ఇటీవల జిల్లా కలెక్టర్ శ్రీ మాల కొండయ్య ప్రసంగిస్తూ, కాకినాడ ప్రభుత్వ కళాశాల ఆవరణలో ఎనిమిది లక్షల రూపాయల వ్యయంతో నిర్మించబడే స్టేడియంకు ఏప్రిల్ అయిదవ తేదీన శంకుస్థాపన జరుగుతుందని, జిల్లా స్పోర్ట్స్ కౌన్సిల్ ఆధ్వర్యాన ఏప్రిల్ 4, 5 తేదీలలో యువజన దినోత్సవం కూడా జరుగుతుందని, దానిలో ఆట పాటల పోటీలు మాత్రమే కాక, సాహిత్య సంస్కృతి కార్యకలాపాలు కూడా వుంటాయని, తెలియజేశారు.

జిల్లాపోలీస్ సూపరింటెండెంట్ శ్రీభూపాల్ సభికులకు స్వాగతం పలికారు. సంఘం కార్యదర్శి శ్రీ గోవన్న, అటల సెక్రటరీ శ్రీ పి. చక్రధరరావు నివేదికలు సమర్పించారు. కాకినాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీ కందా అప్పారావు కూడా ప్రసంగించారు. శ్రీమతి లక్ష్మీ మాలకొండయ్య బహుమతులు పంచారు.

అనకాపల్లిలో గ్రంథావిష్కరణ

అనకాపల్లి, మార్చి 16 — ఇటీవల ఇక్కడి శ్రీ శారదా గ్రంథాలయం వారి ఆధ్వర్యాన శ్రీ గౌరీ గ్రంథాలయం కార్యదర్శి శ్రీ వి. వి. రమణ మాష్టరు రచించిన "పౌర గ్రంథాలయాలు-వాటి నిర్వహణ" అనే గ్రంథాన్ని ప్రొఫెసరు కె. రామకృష్ణారావు ఆవిష్కరించి పాశ్చాత్య దేశాలలో గ్రంథాలయోద్యమం గురించి ఉపన్యసించారు.

సభాధ్యక్షులుగా శ్రీ గ్రంథి రమణయ్య బాబు, సభా నిర్వాహకులుగా డాక్టర్ కోనుకొండ సుబ్బరాజు వ్యవహరించారు.

శ్రీ శారదా గ్రంథాలయం వారు గ్రంథ ప్రచురణకర్త శ్రీ కోనరు కృష్ణ గ్రంథ రచయిత శ్రీ రమణ మాష్టరును నూతన వస్త్రాదులతో సత్కరించారు.

శ్రీ శారదా గ్రంథాలయం కార్యదర్శి శ్రీ ఉప్పల సన్యాసయ్యశెట్టి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసినది.

మంగళగిరి తిరునాళ్లు

మంగళగిరి, మార్చి 16-శ్రీలక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాలు 25 వ తేదీ వరకు జరుగుతాయి.

21 వ రోజున వాహనం; 22-న కల్యాణోత్సవం, 23 ఉదయం బంగారు గరుడోత్సవం సాయంత్రం రథోత్సవం జరుగుతాయి.

కైవారం బాలాంజనేయుడి అన్నసత్రం, బచ్చువారి ఆర్యవైశ్య సత్రం, పశ్చిమ బ్రాహ్మణ సత్రంలో అన్నదానం జరుగుతుంది.

హుజూరాబాద్‌లో కుటుంబ నియంత్రణకు మూడు వందల శస్త్ర చికిత్సలు

హుజూరాబాద్, మార్చి 16— కరీంనగరం జిల్లా హుజూరాబాద్ సివిల్ డిస్పెన్సరీలో అయిదవ తేదీ నాటికి మూడువందల ట్యూబెక్టమీ శస్త్ర చికిత్సలు జరిగాయి.

స్థానిక తహశీల్‌దారు పర్యవేక్షణలో శస్త్ర చికిత్స పొందినవారి కుటుంబ వ్యక్తులకు కూడా భోజన సదుపాయాలు చేశారు.

శిబిరంలో చాల మంచి పేద కుటుంబీకులు పాల్గొంటున్నారు.

రేపల్లె తాలూకా ప్రతిపక్ష కాంగ్రెసు సమావేశం

రేపల్లె, మార్చి 16— తాలూకా ప్రతిపక్ష కాంగ్రెసు కార్యకర్తలు మొన్న స్థానిక అర్బన్ బ్యాంకి హాలులో ప్రధాన కార్యదర్శి శ్రీ జి. వి. నారాయణ దొర అధ్యక్షతన సమావేశమయ్యారు.

తాలూకాలో ప్రతిపక్ష కాంగ్రెసు కార్యక్రమాల గురించి సుదీర్ఘంగా చర్చించారు.

శ్రీయుతులు జి. వి. నారాయణ దొర, కేసాని రామస్వామి, నల్లపాటి తాతయ్య, కేసాని వెంకటేశ్వర్లు, కొమ్మూరి జాన్ ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ కేసన రామస్వామి మరి కొమ్మంచు గురికి కార్యదర్శి సంఘాన్ని ఏర్పాటు చేశారు.

350 మంది గ్రామోద్యోగుల రాజీనామాలు

నంద్యాల తాలూకాలో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నంద్యాల, మార్చి 16 — ఇటీవల స్థానిక మంత్రులు చావటిలో తాలూకా గ్రామోద్యోగులు సమావేశమై గ్రామోద్యోగుల సంఘం ఆదేశానుసారం తమ పదవులకు రాజీనామాలను సమర్పించడానికి నిర్ణయించారు.

రాయలసీమ గ్రామోద్యోగుల సంఘం కార్యదర్శికి అందచేసిన రాజీనామా పత్రం మీద 350 మంది సంతకాలు చేశారు.

ఈ పత్రాన్ని రాష్ట్ర రెవిన్యూ మంత్రికి కార్యదర్శి అందచేయుగలరని తెలుస్తున్నది.

ఒంటిమిల్లలో "లియో" క్లబ్బు స్థాపన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఒంటిమిల్ల, మార్చి 16— ఇక్కడి లయన్స్‌క్లబ్బువారు 15 నుంచి 21 సంవత్సరాల వయస్సులోవున్న యువతీ యువకులతో లియో క్లబ్బును స్థాపించారు. డాక్టర్ దాలిపర్తి సుబ్బారావు దీనికి ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ తటవర్తి సత్యనారాయణమూర్తి సభకు అధ్యక్షత వహించారు. శ్రీ పి. వి. పి. కేశవశర్మ లియోక్లబ్బు ఆదర్శాలను వివరించారు. సభకు ముఖ్యఅతిథులుగా శ్రీ మాడుమారి శేషగిరిరావు, డాక్టర్ కుప్పా వెంకట్రామశాస్త్రి హాజరయారు.

కార్యదర్శి శ్రీ కూనాళ్ళ రామచంద్రరావు వందన సమర్పణతో సభ ముగిసినది.

విజయవాడలో నిషేధపుటుత్తర్వులు

విజయవాడ, మార్చి 16—స్టేట్ బ్యాంకి ఉద్యోగుల "నిబంధనల మేరకు ఎలా' ఉద్యమం కొనసాగుతున్న సందర్భంగా కొన్ని సాంఘిక విద్రోహ శక్తులు పరిస్థితిని అవకాశంగా తీసుకొని, శాంతికి భంగం వాటిల్లజేయగల దృష్ట్యా పట్టణ మునిసిపల్ సరిహద్దులో సభలు, సమావేశాలు, ఊరేగింపులు జరప సంకల్పించిన వ్యక్తులు, లౌడ్‌స్పీకర్లు ఏంప్లిఫయిర్లు లేదా మెగాఫోన్లనుపబ్లిక్ రోడ్లపై, వీధులలో ఉపయోగించవలచిన వారు ఈనెల 13 నుంచి 20 వ తేదీ మధ్య కాలంలో (రెండు రోజులు కలుపుకొని), ఇందునిమిత్తం లైసెన్సు పొందడానికి 1861 v పోలీసు చట్టం కింద దరఖాస్తు చేయవలసి వుంటుందని పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ తెలియజేశారు.

అర్హతగల మత విషయక ఊరేగింపులు, వివాహ మహోత్సవాలు, ప్రభుత్వ కార్యక్రమాలు మొదలైనవాటికి ఈ నిషేధపుటుత్తర్వు వర్తించదు.

25 నసమ్మెకు వెళ్ళ అధికారుల సంసిద్ధత

విజయవాడ, మార్చి 16— ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సంఘం' ఈ నెల 25వ తేదీన సమ్మె చేయాలని చేసిన తీర్మానాన్ని ఆంధ్రప్రదేశ్ మెడికల్‌అసోసియేషన్ కార్యనిర్వాహకవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది.

రాష్ట్రంలో వివిధ మునిసిపాలిటీలలో పని చేసే మెడికల్ ఆఫీసర్లు, తమ సిబ్బందితో పాటు సహకరించి, సమ్మెను జయప్రదం కావించాలని రాష్ట్రసంఘం కార్యదర్శి ఇందుకోసం కావలసిన డబ్బును సంఘ నిధుల నుంచి తీసుకోవాలని. ప్రతి మెడికల్ ఆఫీసరు ఈ సందర్భంలో 5 రూపాయలు నిధి చెల్లించాలని. సంయుక్త కార్యాచరణ సంఘం, కోర్కెల జాబితాలో మెడికల్ ఆఫీసర్ల, వారి సిబ్బంది కోర్కెలను కూడా జత పరచవలసిన, మెడికల్ ఆఫీసర్ల కార్యనిర్వాహక వర్గం తీర్మానాలు ఆమోదించిందని, రాష్ట్రసంఘం అధ్యక్షులు డాక్టర్ యన్. వెంకటేశ్వరరావు తెలియజేశారు.

విజయవాడ, మార్చి 16— విజయవాడ డివిజనల్ కార్యనిర్వాహక వర్గం మొన్న యిక్కడ సమావేశమై, రైల్వే సేవకులలో కమ్యూనల్ గుమస్తాలకు రొస్టర్లు సరవరా చేయకుండానే ఎనిచేయమని రైల్వే అధికారులు బలవంతం చేస్తున్నారని, ఇది ఇండియన్ రైల్వేల కమ్యూనల్ మాన్యుయల్‌కు విరుద్ధమని విమర్శించింది.



ఏలూరులో తెలుగు దర్బార్ వారు రంగస్థల నటుడు శ్రీ పీసపాటి నరసింహమూర్తికి సన్మానం చేసినప్పుడు పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టర్ ఎడ్సనల్ అసిస్టెంట్ శ్రీ కె. వెంకటరెడ్డి ఆయనకు శాలువా కప్పుతున్న దృశ్యం. పక్క నున్నవారు దర్బార్ కార్యదర్శి శ్రీ కురెళ్ళ లక్ష్మణరావు

గుంటూరులోని ఆంధ్రా లూథరన్ కాలేజి ఆఫ్ ఎడ్యుకేషన్ నూతన భవనాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేస్తున్న దృశ్యం

పంచాయతీలనుంచి విద్యావ్యవస్థ వేర్పాటు

నిడమానూరు సభలో సూచన

విజయపురి, మార్చి 16—తెలంగాణా పట్టభద్రుల నియోజకవర్గం నుంచి ఇటీవల ఎన్నికయిన శ్రీ కట్టారామచంద్రారెడ్డిని పెదపూర పంచాయతీ సమితి ఉపాధ్యాయుల సంఘంవారు మొన్న నిడమానూరులో ఘనంగా సన్మానించారు.

సన్మాన సభకు నల్లగొండ జిల్లా ఉపాధ్యాయుల యూనియన్ వైస్-ప్రెసిడెంటు శ్రీ జి. బాలస్వామి అధ్యక్షత వహించారు.

సమితి శాఖ కార్యదర్శి శ్రీ సి. శేషగిరిరావు సన్మానపత్రాన్ని సమర్పించారు. సమితి శాఖ అధ్యక్షులు శ్రీ కె. నారాయణరెడ్డి శ్రీ రామచంద్రారెడ్డిని నూతన వస్త్రాలతో సన్మానించారు.

శాసనసభ్యులు శ్రీ నిమ్మల రాములు దేశపురోభివృద్ధి, స్వాతంత్ర్య రక్షణ ఉపాధ్యాయులమీద అధారపడి వున్నదని చెప్పారు.

పెదపూర పంచాయతీ సమితిప్రెసిడెంటు శ్రీ కె. నారాయణరెడ్డి, నల్లగొండ జిల్లా టీచర్సు యూనియన్ కార్యదర్శి శ్రీ మనోహరరావు, మిరియాలగూడ జూనియరు కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ డి. వి. కృష్ణారావు శ్రీ బి. వెంకటరెడ్డి తదితరులు సభలో ప్రసంగించారు.

శ్రీ రామచంద్రారెడ్డి తమ కృతజ్ఞతలను తెలుపుతూ కొఠారి కమిషన్ స్కీమ్సు అమలు పరచకుండా ప్రస్తుత ప్రభుత్వం ఉపాధ్యాయుల మీద సవతి తల్లి ప్రేమ చూపుతున్నదని, అలాంటి ప్రభుత్వంపై కక్ష సాధింపవలెనని, కేంద్ర సంఘం ఇచ్చిన పిలుపు నందుకొని ప్రతి ఉపాధ్యాయుడు సమ్మెలో పాల్గొనవలెనని విజ్ఞప్తి చేశారు.

ఏ దేశంలో ఏ ప్రభుత్వం అయినా ఉపాధ్యాయులు, విద్యార్థుల సమ్మెల వల్లనే పతనమైనవని, ఉద్యోగులను, ఉపాధ్యాయులను విస్మరించే స్థితి ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం కూడా త్వరలోనే పతనమవగలదని ఆయన హెచ్చరించారు.

ప్రస్తుత పంచాయతీ రాజ్ నుంచి విద్యా సంస్థలను వేరుచేయవలెనని, అప్పుడే ఉపాధ్యాయులు సక్రమంగా విద్యాబోధన చేయగల అవకాశం వుంటుందని ఆయన తెలియచేశారు.

గుడివాడలో శ్రీ దోనె తాతయ్య మృతి

గుడివాడ, మార్చి 16— ప్రముఖ హరిజన కాంగ్రెసు కార్యకర్త శ్రీ దోనె తాతయ్య ఏడవ తేదీన మృతి చెందారు.

1915 డిసెంబరు ఎనిమిదవ తేదీన కృష్ణా జిల్లా గుడివాడ తాలూకా గురువిందగుంట అగ్రహారంలో విరుపేద కుటుంబంలో ఆయన జన్మించారు. బందరు రామజీరావు హైస్కూలు, గుంటూరు హిందు హైస్కూలులో విద్యాభ్యాసం చేశారు.

విద్యాదు స్వప్తిచెప్పి, సాంఘిక సేవా ప్రబోధ ప్రభావితుడుగా, ప్రముఖ వ్యవసాయ కూలీ కార్యకర్తగా, సంఘ సంస్కర్తగా సేవ చేస్తు 1942"క్విట్ ఇండియా" ఉద్యమంలో ఆయన అరెస్టయారు.

అనేకమంది పేద విద్యార్థుల అభివృద్ధి కోరి వసతి గృహాలను నిర్వహించారు.

గుడివాడ పట్టణం బెంచికోర్టులో 12 సంవత్సరాలపాటు వరుసగా గౌరవ మెజిస్ట్రేటుగా పనిచేశారు.

ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు వున్నారు.

ఆయన మృతికి పెక్కుమంది ప్రముఖులు, నిమ్నజాతులకు చెందిన అధికారు, అనధికార ముఖ్యులు ఆయన కుటుంబానికి తమ సానుభూతిని వ్యక్తం చేశారు.

పెదకూరపాడు మాజీ సర్పంచ్ మృతి

పెదకూరపాడు, మార్చి 16—గుంటూరు జిల్లా పెదకూరపాడుకు చెందిన ప్రముఖ కాంగ్రెసు వాది, పంచాయతీ మాజీ సర్పంచ్ శ్రీ నాదెండ్ల అప్పయ్య (55) 11 వ తేదీన తమ స్వగృహంలో మృతిచెందారు.

ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు వున్నారు.

కావలిలో నాటకాలు, నాటికల పోటీలు

జూన్‌లో జరపడానికి నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, మార్చి 16—కావలి కాళిదాస కళారాధన సమితి ఆరవ నాటక కళాపరిషత్తు వార్షికోత్సవం పోటీలను వచ్చే జూన్ మొదటి వారంలో విశ్వోదయ ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో జరపడానికి పెద్దఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి.

రాష్ట్రస్థాయిలో నాటకాలు, నాటికలు, ఏక పాత్రాభినయంలో పోటీలను నిర్వహించడానికి వారు తీర్మానించారు.

పోటీలలో గెలుపొందిన నాటకానికి "పద్మశ్రీ" "నటరత్న" శ్రీ ఎన్. టి. రామారావు రోలింగ్ షీల్డును బహూకరిస్తారు.

దరఖాస్తు పారాలు ఏప్రిల్ 15 వ తేదీలోగా చేరవలసివున్నది.

పూర్తి వివరాలకు "శ్రీ ఎస్. వి. కృష్ణారెడ్డి, అధ్యక్షులు, కాళిదాస కళారాధన సమితి, కావలి, నెల్లూరు జిల్లా" చిరునామాకు వ్రాసి తెలుసుకోవచ్చు.

పామిడిలో నాటకాలు, నాటికల పోటీలు

పామిడి, మార్చి 16— అనంతపురం జిల్లా పామిడిలో నవయువ కళా సమితి ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వచ్చే మే నెలలో నాటకాలు, నాటికల పోటీలను జరపనున్నారు.

పోటీలలో ప్రవాసాంధ్రులు సయితం పాల్గొనవచ్చు.

పోటీలలో పాల్గొన దలచినవారు దరఖాస్తులను ఏప్రిల్ నెలవ తేదీలోపల కార్యదర్శికి పంపవలసివున్నది.

డోర్నకల్లు

డోర్నకల్లు, మార్చి 16— ఇక్కడి శ్రీరామా నాటక కళాపరిషత్తు అధ్వర్యాన ఏప్రిల్ 11 నుంచి 14వ తేదీ వరకు నాటికలు, ఏకపాత్రాభినయంలో పోటీలను నిర్వహించడానికి నిర్ణయించారు. పాల్గొనదలచినవారు ఎంట్రీలను ఈ నెల 25 వ తేదీ లోపుగా పంపవలసివున్నది. సమాజాలవారికి ఉచిత భోజన, వసతి సౌకర్యాలను కల్పిస్తారు.

బ్యాంకింగ్ కమిషన్ విశాఖపట్నానికి రాక

విశాఖపట్నం, మార్చి 16— భారత ప్రభుత్వం శ్రీ ఆర్. జి. సరైయ అధ్యక్షతన నియమించిన బ్యాంకింగ్ కమిషన్ నిన్న విశాఖపట్టణం సందర్శించింది. బ్యాంకులు పరిశ్రమలకు ఇస్తున్న పరపతి సౌకర్యం గురించి పారిశ్రామికవేత్తలు చెప్పిన విషయాలను ఈ కమిషన్ విన్నది.

ఈ కమిషన్‌లో శ్రీయుతులు వి. డి. పెంథార్కర్, యన్. రామానందరావు, డాక్టర్ భువనేష్ దత్తా, రాజామణి వున్నారు.

ఎస్టేట్ ఇండస్ట్రీస్ సంఘం కార్యదర్శి శ్రీ హుస్సేన్ కమిషన్‌కు స్వాగతం పలికారు.

జిల్లా కలెక్టర్ శ్రీ పి. ఎల్. శివరాం పరిశ్రమల డిప్యూటీ డైరెక్టర్ శ్రీ నరసింహారావు, పరిశ్రమలకు బ్యాంకులు ఇస్తున్న పరపతి సౌకర్యం గూర్చి వివరించారు.

వాణిజ్య మండలికి చెందిన శ్రీ ఎ. ఎస్. రాజా పారిశ్రామిక పేత్తల సమస్యలను బ్యాంకింగ్ కమిషనకు వివరించారు. ప్రతి బ్యాంకుకు సలహా సంఘాన్ని ఏర్పరచడం అవసరమని వారు కోరారు.

శ్రీ సరైయ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్‌ల పర్యటన పూర్తిచేసుకుని శాఖలు ఒరిస్సాకు వెళ్ళుతున్నామని, తమ నివేదికను సమర్పించడానికి ముందు అన్ని రాష్ట్రాలు సందర్శించ దలచామని అన్నారు.

విశాఖపట్టణంలోని కొన్ని పరిశ్రమలను వీరు సందర్శించారు.

సాలూరులో ఆర్యవైశ్య ధర్మశాల

శ్రీ రోశయ్యచే ప్రారంభోత్సవం

సాలూరు, మార్చి 16 — శ్రీకాకుళం జిల్లా సాలూరులో ఆర్యవైశ్య సంఘంవారు సుమారు లక్ష 40 వేల రూపాయలు వ్యయమవుచు నిర్మించిన ఆర్యవైశ్య ధర్మశాలకు మొన్న శాసనమండలి సభ్యులు శ్రీ కె. రోశయ్య ప్రారంభోత్సవం చేశారు.

బహిరంగ సభకు బొబ్బిలి కాలేజీ ఎకనమిక్స్ లెక్చరరు శ్రీ కోదూరి శ్రీరామమూర్తి అధ్యక్షత వహించారు.

యువజన సంఘం వ్యవస్థాపకార్యాలయ శ్రీ పసుమర్తి సాంబమూర్తి ధాయాచిత్రాన్ని శాసనసభ్యులు శ్రీ వొబ్బిలిశెట్టి రామారావు ఆవిష్కరించారు.

ప్రధాన అతిథి శ్రీ కె. రోశయ్యకు ఆర్యవైశ్య సంఘం, శ్రీ వాసవీ గీతా బాలికా సమాజం, యువజన సంఘంవారు స్వాగత, సన్మానపత్రాలను సమర్పించారు.

శ్రీరోశయ్య ఆహారపదార్థాల కల్తీ నిరోధక చట్టం పేరుతో ప్రభుత్వం వ్యాపారస్తులను ఎలా అభాసుపాలు చేస్తున్నదీ సోదాహరణంగా వివరించారు.

ప్రభుత్వం దయా దాక్షిణ్యాలమీద బ్రతకవలసిన దుర్గతి ఈనాడు వర్తకులకి కలిగినదని ఆయన తీవ్రంగా విమర్శించారు.

ఉద్యోగులు తమ పండుగ సబ్బాలను గడుపుకోవడానికి, ధనవంతులైన పారిశ్రామికుల వద్దకు పోకుండా, చిల్లర వర్తకులను పీడిస్తున్నారని. అరోపిస్తూ ఈ విధానాన్ని అంత మొందించడానికి సంమీభావం, సహకారం ఎంతయినా అవసరమని శ్రీ రోశయ్య విజ్ఞప్తి చేశారు.

సభలో శాసన మండలి సభ్యులు శ్రీ ఎన్. వి. గంగరాజు, శ్రీ నారాయణశెట్టిబాబు' శ్రీ తాడికొండ గవర్రాజు ప్రభృతులు కూడా ప్రసంగించారు.

కాకినాడలో సమితిశాలలు

నిర్మాణానికి పరిషత్తు చెయిర్మన్ సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, మార్చి 16— మొన్న తూర్పు గోదావరి జిల్లా పరిషత్తువారు ఏర్పాటు చేసిన పంచాయతీరాజ్ ఉద్యోగుల ఆటల పోటీలకు పి. ఆర్. ప్రభుత్వ కళాశాల ఆవరణలో కలెక్టరు శ్రీ ఎల్. మాలకొండయ్య ప్రారంభోత్సవం చేశారు.

ఇటువంటి పోటీలను రాష్ట్రంలో ప్రప్రథమంగా ఏర్పాటు చేసినందుకు పరిషత్తు అధ్యక్షులు శ్రీ ఎస్. బి. పి. బి. కె. సత్యనారాయణరావును, ఇతర అధికారులను ఆయన అభినందించారు.

పరిషత్తు ఉపకార్యదర్శి, టోర్నమెంటు కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ వై. సాంబశివరావు పంచాయతీరాజ్ జండాను ఎగురవేసి, స్వాగతం పలికారు.

ఆటల పోటీలో పాలొనేవారు ఇచ్చిన గౌరవ వందనాన్ని కలెక్టరు స్వీకరించారు.

జిల్లాలోని 20 సమితులవారు, సమితికి అయిదు వేలు వసూలుచేస్తే, పరిషత్తువారు అయిదు వేలు వేసి ఒక్కొక్క సమితికి ఒక్కొక్క కాటేజీని కాకినాడలో కట్టిస్తామని ఆ సమితిలోని అధికారులు, అనధికారులు కాకినాడ వచ్చినప్పుడు వారి సమితికి చెందిన కాటేజీలో వుండవచ్చునని పరిషత్తు చెయిర్మన్ శ్రీ సత్యనారాయణరావు సూచించారు.

ఈ ఆటల పోటీలలో 20 సమితులవారు పాల్గొన్నారు.

నున్నలో ప్రతిపక్ష కాంగ్రెసు కార్యకర్తల సమావేశం

విజయవాడ, మార్చి 16—మొన్నకృష్ణా జిల్లా ప్రతిపక్ష కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వన్. వి. ఆర్. జి. నరసింహారావు అధ్యక్షతన కార్యకర్తల సమావేశం జరిగినది. శ్రీ భీమవరపు వెంకట్రామరెడ్డి స్వాగతం పలికారు.

రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి శ్రీ జి. సి. కొండయ్య ఉపన్యసిస్తూ ఇటీవల కాంగ్రెసులో వచ్చిన చీలికల గురించి చెప్పారు. ఇందిరా గాంధి చూపుతున్న సోషలిజం కేవలం తమాషా కోసం, అధికారాన్ని నిలుపుకొనేందుకు చేసే తమాషా సిద్ధాంతం అని, దానిని ఎవరు విశ్వసించవద్దని ఆయన చెప్పారు.

రాజ్యాంగంలో పొందుపరచిన రక్షణలను కూడ ఆమె తొలగించి నియంత్ర ప్రభుత్వాన్ని స్థాపించుకొంటున్నారని, ఇది దేశానికి ప్రమాదమని, ప్రజాస్వామ్య రక్షణకు దేశ శ్రేయస్సు దృష్ట్యా సంస్థా కాంగ్రెసును బలపరచవలెనని ఆయన విజ్ఞప్తి చేశారు.

విజయవాడ పింఛనుదారుల సంఘం సమావేశం

విజయవాడ, మార్చి 16— కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన విజయవాడ పట్టణ పింఛనుదారుల సంఘం మొన్న గాంధీనగరంలోని యస్. కె. పి. వి. వి. హిందూ హైస్కూల్‌లో సమావేశమైంది.

ఆంధ్ర బ్యాంకి 167వ బ్రాంచి

భద్రాచలంలో ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భద్రాచలం, మార్చి 16— "ఆంధ్ర బ్యాంకి 1167వ బ్రాంచిని భద్రాచలం క్షేత్రంలో మొన్న తెరచారు.

"ఆంధ్ర బ్యాంకి" సీనియర్ అసిస్టెంటు జనరల్ మేనేజరు శ్రీ ఆర్. వి. నరసింహారావు దీనికి ప్రారంభోత్సవం చేశారు.

ఖమ్మం బ్రాంచి ఏజంటు శ్రీ రాయప్రోలు వెంకటరత్నం స్వాగతం పలికారు.

శ్రీ ఎ. ఎస్. రామమోహనరావు భద్రాచలం బ్రాంచి ఏజంటుగా పదవీ స్వీకారం చేయగా అతిథులు సుమారు వంద అకౌంట్లను ప్రారంభించారు.

విశాఖపట్నం బ్రాంచి సర్వే ఉద్యోగుల సమావేశం

విశాఖపట్నం, మార్చి 16—సర్వేలాండ్ రికార్డుల ఎస్, జి. ఓ.ల సంఘం విశాఖపట్నం బ్రాంచి మొన్న అమలాపురంలో శ్రీ ఎస్. ధర్మారావు అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర సంఘం అధ్యక్షులు శ్రీ పి. ఆంజనేయులు సభలో ప్రసంగించారు.

అనకాపల్లి ఏజన్సీ ఫీల్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్. టి. ఎ. విషయంలో తప్పుడు వ్యాఖ్యానం చేస్తున్నారని, ప్రభుత్వం ఈ విషయాన్ని గురించి తీవ్రంగా ఆలోచించాలని, ఏ పరిస్థితులలో మార్చి 10వ తేదీన ఈ శాఖ ఉద్యోగులు సమ్మె చేయ నిరాకరించారో ఆయన వివరించారు.

కార్యవర్గ సభ్యులను ఆ సమావేశంలో ఎన్నుకున్నారు.

మంటాడ హిందీ ప్రేమీమండలి నూతన కార్యవర్గం ఎన్నిక

మంటాడ, మార్చి 16— కృష్ణాజిల్లా మంటాడ హిందీ ప్రేమీ మండలివారు ఇటీవల సమావేశమై ఈ కింది నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు:

ప్రెసిడెంటు శ్రీ పులి శ్రీరంగారావు., వైస్-ప్రెసిడెంటు శ్రీ చీర్ల గున్నాలం, కోశాధికారి శ్రీ మేదగ పాండురంగారావు. సెక్రటరీ శ్రీ ఉమ్మడిశెట్టి అజ్జనరావు.

కార్యవర్గం సభ్యులు: సర్వశ్రీ పులి చిన వెంకటేశ్వరరావు, పాలదుగు రామనాథం, దూర్లగడ్డ వెంకటేశ్వరరావు, ఉమ్మడిశెట్టి రాచు కోటేశ్వరమ్మ. పుప్పాల కృష్ణప్రసాద్

నిరోధ్

కుటుంబ నియంత్రణకు మంచం చేస్తుంది

నిరోధ్ పురుషుల గర్భనిరోధానికి వుపయోగించే రబ్బరు తొడుగు. ప్రపంచమంతటా పురుషులు దీనిని వాడుతున్నారు. దేశ వ్యాప్తంగా ఇప్పుడిది లభిస్తున్నది. మీరు కుటుంబ నియంత్రణ అనుసరించవలానికి నిరోధ్ సులభమైన పద్ధతి. నిరోధ్‌ను వాడటం మూలంగా గర్భధారణ జరుగదు. కాబట్టి మీకుటుంబాన్ని పరిమితం చేసుకోగలరు. నిరోధ్ ఆరోగ్యానికి హానికరం కాదు. నిరోధ్ శ్రేష్టమైన రబ్బరుతో తయారు చేయబడింది. 18 పైసలకు 3 లభిస్తాయి. ప్రభుత్వ పద్ధతిద్వారా దీని రవాణాకువ. కిరాణా కొట్లు, గ్రోసరీలు, హెమిస్టులు, మందుల షాపులు, జెనరల్ మర్చెంట్సు దగ్గరకొట్లు మొదలగు చోట్ల నిరోధ్‌ను అమ్ముతున్నారు. పురుషులారా! జన్మను నిరోధించే శక్తి మీ చేతుల్లో వుంది. నిరోధ్ వాడండి.

davp 69/494

ఆకాశవాణి

బుధవారం, మార్చి 18

విజయవాడ

(మీ 357.1 840 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, 6-10 భక్తిరంజని, 6-40 ఆంగ్లంలో వార్తలు, 6-45 సూక్తి ముక్తావళి, 6-50 పొలం పనులు, 7.00 తెలుగులో వార్తలు, 8-15 ఆంగ్లంలో వార్తలు, 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 మహిళాసమాజం 1-30 ఆంగ్లంలోవార్తలు, 1-40 పసిడి పంటలు 1-50 తెలుగులో వార్తలు, సా॥ చిత్తూరు కె. ఎల్. రంగనాయకి, 5-55 స్థానికప్రకటనలు, 6-00 ఆంగ్లంలో వార్తలు,6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సంప్రదాయ సంగీతం, 6-25 వ్యవసాయదారులకు, 6-30 మధువన్. 7-00 తెలుగులో వార్తలు. 7-15 వంటసీమలు, 9-00 ఆంగ్లంలో వార్తలు, 9-15 లయవిన్యాసం. 10-30 ఆంగ్లంలో వార్తలు. 10-35 జనగణమన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్—ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-25 వందేమాతరం, 6-30 భక్తిరంజని, 7-00 తెలుగులో వార్తలు. 7-15 మాలతీపద్మనాభరావు7-45 సంకీర్తనం 8-15 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 మహిళా సమాజం 1-30ఆంగ్లంలో వార్తలు, 1-40 చిత్రసీమ, 1-50 తెలుగులోవార్తలు, 2-00 వాతావరణ సూచన, సా॥ 5-55 ప్రసారవిశేషాలు, 6-00 ఆంగ్లంలోవార్తలు,6-05ప్రాంతీయవార్తలు, 6-25 వ్యవసాయదారులకు, 6-30 గ్రామసీమలు, 7-00 తెలుగులోవార్తలు, 7-15 వెలుగుబాట, 7-30 చిత్రసీమ. 8-40 8-45 లలితసంగీతం, 9-00 ఆంగ్లంలో వార్తలు, 9-45 లలిత సంగీతం ఎస్. సుబ్బులక్ష్మి, 10-35 వాతావరణ సూచన. జనగణమన, ప్రసారస మాప్తి.

హైదరాబాద్—బి

288 మీ (1065) కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 ఆంగ్లములోవార్తలు,6-45 ప్రాదేశిక సంగీత,2-00 లాల్‌గిరీజ: తద్వా. 2-10 ఉర్దూలో వార్తలు, 8-30 బహినోసి కేలియే. 8-00 తద్వా. 2-45 హిందీలో వార్తలు, 9-00 చిత్రపట్‌సే 9-30 ఉర్దూలో కార్యక్రమం, 10-30 జనగణమన ప్రసారసమాప్తి.

మద్రాసు-ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6-00 వందేమాతరం, 6-30 నేటి కార్యక్రమ వివరణ, 6-40 ఆంగ్లంలో వార్తలు, 6-45 నాదస్వరం, 10-55 ఆంగ్లంలో వార్తలు, మ॥ 1-00 శ్రీలకు, 1-30 చిత్రగానం, 1-40 వాద్యగోష్ఠి, సా॥ 5-30 కార్మికులక్రమం, 6-00 విరామ సంగీతం 6-15 కార్యక్రమ వివరణ, 6-30 వాద్యసంగీతం, 6-45 చిత్రగానం, 7-30వ్యవసాయదారులకు, 8-30 సంస్కృతి కార్యక్రమం, 9-00 ఆంగ్లంలో వార్తలు, 9-15 ప్రసంగం. 11-00 జనగణమన ప్రసార సమాప్తి.

మద్రాసు-బి

211.3 (మీ 1420 కిలోసై)

ఉ 6-55 వందేమాతరం, మంగళధ్వని, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత మంజరి 7-30 మద్రాస్ ఎ వలె, 8-15 ఆంగ్లంలో వార్తలు, మ 1-30 ఆంగ్లంలో వార్తలు. 1-50

క్రీడారంగం

జాతీయ హాకీ ఫైనల్స్

పంజాబు, రైల్వేల జట్ల మ్యాచ్ డ్రాగా అంతం

ఎవరూ ఒక్క గోల్ కూడా చేయని స్థితి

జలంధర్, మార్చి 16—

ఇక్కడ జరుగుతున్న 35 వ జాతీయ హాకీ ఛాంపియన్ షిప్ టోర్నమెంట్సు ఫైనల్ మ్యాచ్‌లో పంజాబు, రైల్వే జట్ల మధ్య ఆట డ్రాగా అంతమయింది.

రెండు జట్లలో ఒక్కటి కూడా గోల్ చేయలేదు.

పంజాబు జట్టు మొదట బాగా ఆడడం ప్రారంభించింది. ఆల మొదలయిన అయిదు నిమిషాలలోనే వాడు మూడు పెనాల్టీ కార్నర్ షాట్స్‌కు ప్రయత్నించాడు అయితే ఈ ప్రయత్నాలను రైల్వేల జట్టు వమ్ము చేసింది.

ఒక సందర్భంలో రైల్వేలుకూడాస్కోర్ చేయడానికి అవకాశం దొరికింది.

ఈ అవకాశాన్ని పంజాబు జట్టు వినియోగించుకోనివ్వలేదు.

ఇన్నింగ్స్ 225. రైల్వేల జట్టు రెండవ ఇన్నింగ్స్ 219. రాజస్థాన్ రెండవ ఇన్నింగ్స్ మూడు వికెట్లకు 65.

హైదరాబాద్‌లో క్రికెట్ పోటీలు

హైదరాబాద్, మార్చి 16 — ఇక్కడ జరుగుతున్న మహారాజాకృష్ణప్రసాద్ మెమోరియల్ క్రికెట్ పోటీలో స్టేట్ బ్యాంకి ఆఫ్ ఇండియా జట్టు స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ జట్టును 32 పరుగుల తేడాతో ఓడించింది.

స్టేట్ బ్యాంకి ఆఫ్ ఇండియాజట్టు నాలుగు వికెట్ల నష్టానికి 248 పరుగులుచేసి డిక్లేర్ చేయగా, స్టేట్ బ్యాంకి ఆఫ్ హైదరాబాద్ జట్టు తొమ్మిది వికెట్లకు 216 పరుగులు మాత్రమే చేయగలిగింది.

స్టేట్ బ్యాంకి ఆఫ్ ఇండియా జట్టులోని నాగేష్ హామాండ్ 81 పరుగులు చేసి తమ జట్టు విజయానికి తోడ్పడ్డాడు. మనోహర శర్మ కూడా 58 పరుగులు చేశాడు.

రాజస్థాన్, రైల్వే జట్ల మధ్య రంజీట్రోఫీ మ్యాచి

జెఫూర్, మార్చి 16— రాజస్థాన్: రైల్వేల జట్ల మధ్య జరుగుతున్న రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్స్ మ్యాచిలో రైల్వేల జట్టులోని మహమ్మద్ టారిఫ్ 99 పరుగులుచేసి తమ జట్టుకు ఇన్నింగ్స్ ఓటమి తప్పించాడు.

తమ రెండవ ఇన్నింగ్స్ మూడు వికెట్ల నష్టానికి 65 పరుగులు చేసిన రాజస్థాన్ జట్టు విజయసాధనకు ఇంకా 71 పరుగులు చేయవలసివున్నది

స్కోరు వివరాలు : రైల్వే జట్టు మొదటి ఇన్నింగ్స్ 149. రాజస్థాన్ జట్టు మొదటి

విజయవాడలో హోటల్ నటరాజ్‌లు ప్రారంభోత్సవం చేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి. ఆయన ప్రక్క హోటల్ అధినేత శ్రీ వీరమాచనేని సుబ్బారావు

ప్రధాని దృష్టిలో సామ్యవాదులు, తిరోగమన వాదులు

వల్లభాపురం సభలో శ్రీ అశోక మెహతా వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, మార్చి 16 — ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి దృష్టిలో అమెకు అనుకూలమైనవారు సామ్యవాదులు. వ్యతిరేకులు తిరోగమనవాదులు అని మొన్న ఇక్కడకు సమీపానగల వల్లభాపురంలో జరిగిన బహిరంగ సభలో ప్రతిపక్ష కాంగ్రెసు నాయకులు శ్రీ అశోక మెహతా వివరించారు.

శ్రీ అశోక్ మెహతా తమ ఉపన్యాసంలో శ్రీమతి ఇందిరా గాంధి, నిజలింగప్ప ప్రభృతుల మీద వారు జనసంఘం, స్వతంత్ర పార్టీలలో చేరి తనకు వ్యతిరేకంగా పని చేస్తున్నారని, తాను వేసిన అపవాదు కు కాంగ్రెసు వర్కింగ్ కమిటీలో క్షమాపణ చెప్పారని, తనను కాంగ్రెసు నుంచి తొలగిస్తారనే భయంతోనే ఈ విషయం చెప్పారని వెల్లడించారు.

పాత కాంగ్రెసును నాశనం చేయడానికే శ్రీమతి గాంధి పూనుకున్నారని, సోషలిజం పేరుతో కాంగ్రెసును భూస్థాపితం చేయదలచుకొన్నారని అయన విమర్శించారు.

బహిరంగ సభకు శ్రీ చేగిరెడ్డి బారిరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ రావిపాటి ఆంజనేయులు స్వాగతం పలికారు.

శ్రీ లంకిరెడ్డి పాపిరెడ్డి శ్రీ పండీవ రెడ్డికి గ్రామస్థుల తరపున అయిదు వేల రూపాయలను, శ్రీ లంకిరెడ్డి లక్ష్మిరెడ్డి వెయ్యి రూపాయలను బహూకరించారు. పంచాయతీవారు సన్మాన పత్రాన్ని సమర్పించారు.

(మిగతా 4 వ కాలంలో)

డొనేషన్ల నిబంధన లేకుండా జూనియర్ కాలేజీల స్థాపన

అసెంబ్లీలో విద్యాశాఖ పద్దుపై రెండవరోజు చర్చలో పలువురు సభ్యుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 16—

జూనియర్ కాలేజీల స్థాపన విషయంలో ప్రభుత్వం ఉదారంగా వ్యవహరించి, వెనుకబడిన ప్రాంతాలను దృష్టిలో వుంచుకొని, డొనేషన్ నిబంధన విధించకుండా, అవసరమున్న ప్రతి చోట వాటిని నెలకొల్పాలని మొన్న రెండవ రోజు విద్యాశాఖ పద్దుపై జరిగిన చర్చలో పాల్గొన్న పలువురు సభ్యులు విజ్ఞప్తి చేశారు.

ఉపాధ్యాయుల జీవన ప్రమాణాన్ని పెంచడానికి, ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న కొఠారి కమిషన్ సిఫార్సులను ప్రభుత్వం వెంటనే వర్తింపజేయాలని, ఇటీవల ప్రకటించిన వేతనాల స్కేల్స్ కొఠారి స్కేల్స్‌కు అనుగుణంగా లేవని పెక్కుమంది సభ్యులు అభిప్రాయం వ్యక్తంచేశారు.

శ్రీ వీరరాఘవరావు (జనకాంగ్రెస్) ప్రసంగిస్తూ తూర్పుగోదావరిజిల్లాలోని ప్రత్తిపాడు తాలూకాలో లక్షయాభై వేల జనాభా వున్నప్పటికి, జూనియర్ కాలేజి స్థాపనకు యాభై వేల రూపాయల విరాళాలు ఇవ్వలేకుండా వున్నారని, అయినా ప్రభుత్వం కాలేజిని నెలకొల్పాలని కోరారు.

సర్కారు జిల్లాలలో జూనియర్ కళాశాలల ఏర్పాటుకు యాభై వేలు వసూలు చేసి, ప్రత్యేక తెలంగాణా ఉద్యమం వల్ల, తెలంగాణాలో చందాలు లేకుండానే కాలేజీలను స్థాపిస్తున్నారని ఆరోపించారు.

నిత్య జీవితావసర వస్తువులు తక్కువ ధరలలో ఉపాధ్యాయులకు లభించేటట్టు చూసే పథకాన్ని ప్రభుత్వం రూపొందించాలన్నారు.

శ్రీ పి. గున్నయ్య (కాంగ్రెస్) మాట్లాడుతూ, హరిజన దాలల విద్యాభివృద్ధికి ప్రత్యేకంగా కోటి రూపాయలు కేటాయించాలని సూచించారు.

క్రీడలకు ప్రత్యేక డైరెక్టరేట్

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ క్రీడల కేటాయింపులకు మూడు లక్షల నుంచి ఆరు లక్షలకు పెంచడంపట్ల హర్షం ప్రకటించారు. వ్యాయామ విద్యపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని విమర్శిస్తూ, క్రీడలకు, వ్యాయామ విద్యకు ప్రత్యేక డైరెక్టరేట్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు.

శ్రీ రాజబ్ అలీ (మార్క్సిస్టు) ప్రసంగిస్తూ, ఇప్పటికీ కొన్ని పాఠశాలకు సరైన భవనాలులేవని, ఖమ్మం పట్టణంలో 1500 మంది విద్యార్థులు వున్నప్పటికి ఉన్నత పాఠశాలలకు భవనం కూడా లేకపోవడం విచారకరమన్నారు.

శ్రీ పి. వెంకటరెడ్డి (కాంగ్రెస్) మాట్లాడుతూ, జూనియర్ కాలేజీలలో పాఠ్యాంశాలు చాలా కఠినంగా వున్నాయని చెప్పారు వెనుకబడినప్రాంతాలలో పాఠశాల భవనాల నిర్మాణానికి ప్రత్యేక గ్రాంటు ఇవ్వాలన్నారు.

శ్రీ రావిపాటి మహానంద (జనకాంగ్రెస్) మాట్లాడుతూ విద్యాశాఖవేరుగా పరిపాలనా డైరెక్టరేటును నెలకొల్పాలని, పంచాయతీల నుంచి, పరిషత్తుల నుంచి పూర్తిగా విద్యాశాఖను తొలగించాలని సూచించారు.

గిరిజనులకు విద్యావకాశాలు

శ్రీ సి. మల్లికార్జునుడు ప్రసంగిస్తూ, గిరిజనులకు విరివిగా విద్యావకాశాలను కల్పించాలని కోరారు.

పోడవరంలోగాని, అడ్డతీగలలోగాని ట్రైయినింగ్ స్కూల్‌ను స్థాపించాలని, పోడవరంలో ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ కాజ రామనాథం (జన కాంగ్రెస్) ప్రసంగిస్తూ, మాట మాటికి విద్యావిధానంలో ప్రయోగాలుచేసి విద్యార్థులతో చెలగాట మాడరాదని హెచ్చరించారు.

నెకండరీ విద్యకు ఏడు సంవత్సరాల వ్యవధి సరిపోదని, దానిని పెంచాలని సిలబస్ మార్చాలని సూచించారాయన.

శ్రీ డి. వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ ఏకోపాధ్యాయ పాఠశాలలో ఇరువురు ఉపాధ్యాయులను నియమించాలని కోరారు.

శ్రీ వావిలాల విమర్శ

ప్రశ్న పత్రాలు బజారులో అమ్ముతున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయని శ్రీ వావిలాల పేర్కొంటూ, విద్యా శాఖలో పరీక్షల విభాగం ఏమయిందని ప్రశ్నించాడు.

కష్టపడి చదివినవాడి కన్నా, ప్రశ్న పత్రాలు సంపాదించి, కాపీలు కొట్టి మార్కులు సంపాదించుకున్న వారికే ఎక్కువ అవకాశాలు లభిస్తున్నాయని, దీనివల్ల అసమర్థత పెరిగిపోతున్నదని హెచ్చరించారు.

అఖిల భారత సాంకేతిక విద్యా కమిటీలో ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రాతినిధ్యం ఎందుకు లేదని ప్రశ్నించారు.

ఇప్పుడు ఉన్న అకాడమీ నిబంధనలను సంస్కరించాలన్నారు. తెనుగును అభివృద్ధి చేసేందుకు సంస్కృత కళాశాలలను విరివిగా ఏర్పాటుచేయాలన్నారు.

శ్రీ బి.వి. రమణయ్య (రిపబ్లి) మాట్లాడుతూ, దేశం యువతరంలో ఉన్న ప్రతిభను ఉపయోగించుకోలేకపోతున్నదని విచారం వ్యక్తపరచారు. కళాశాలలలో ఉపాధ్యాయుల నియామకంలో కూడా వెనుకబడిన తరగతులవారికి రిజర్వేషన్ యివ్వాలని కోరారు.

శ్రీ పిచ్చయ్య విమర్శ

కాంగ్రెసు సభ్యుడు శ్రీ పానుగంటి పిచ్చయ్య మాట్లాడుతూ, విద్యార్థులకు క్రమశిక్షణ, విజ్ఞానాన్ని ఇవ్వలేని విద్యకు ఇన్ని కోట్లు ఖర్చుపెట్టడం, కృష్ణా, గోదావరిలో పోసినట్టు వున్నదని అన్నారు.

ప్రతి సంవత్సరం ఈ డబ్బును, వ్యవసాయానికి ఖర్చుపెడితే ఈపాటికి కరవు తీరేదేమో న్న భావాన్ని వ్యక్తంచేశారు.

కమ్యూనిస్టు పక్ష సభ్యుడు శ్రీ ప్రభాకర చౌదరి ప్రసంగిస్తూ ప్రతిపాఠశాలలో సైన్సు బోధనకు ప్రయోగశాలలు ఏర్పాటుచేయాలని, లేనిచో విద్యార్థులలో నిరుత్సాహం కలుగుతుందని అన్నారు. ఆధునిక ఇంగ్లీషు భాషను నేర్పారికాని, ఎలిజబెత్ కాలంలోని ఇంగ్లీషు భాష నేర్పితే ఏమీ లాభం లేదని అన్నారు. ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులకు పెన్షన్ పథకాన్ని అమలుపరచాలని కోరారు.

కాంగ్రెస్ పక్ష సభ్యుడు శ్రీ కత్తుల శాంతయ్య మాట్లాడుతూ, ప్రాథమిక పాఠశాలల ఏర్పాటుకై ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

హరిజన, గిరిజన ప్రాంతాలలో ఎక్కువ పాఠశాలలు నెలకొల్పాలని, సమితి, పరిషత్‌ల నుంచి పాఠశాలలను తొలగించి, విద్యాశాఖకు అనుబంధం చేయాలని సూచించారు.

శ్రీ సి.పి. కె. రావు(ఇండి)మాట్లాడుతూ, మన విద్యావిధానంలో సమూలంగా మార్పులు రావాలని అన్నారు.

(2 వ కాలం తరువాయి)

సభలో శ్రీ నీలం సంజీవరెడ్డి ఉపన్యసిస్తూ, అధికారాన్ని శాశ్వతంగా దత్తం చేసుకోవడానికి చెడు పనులు చేయకూడదని, ఎవ్వడు అధికారంలో శాశ్వతంగా వుండబోరని అన్నారు.

ఆంధ్రరాష్ట్రం వచ్చిన తరువాత పదేండ్ల పాటు రాష్ట్రంలో పురోభివృద్ధి సాగి, తరువాత క్రమేపీ కుంటుపడిపోతున్నదని అయన అన్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి చేసిన మోసం వల్లనే తాము ఓడిపోయామని, మోసంతో వ్యవహారం బహుకాలం సాగదని, ఇందిరా గాంధి రష్యా వారి చేతులలో కీలుబొమ్మ అయారని, ఆమె నెహ్రూ కూతురు కావడం వల్లనే ప్రధాని కాగలిగారని, ఆమెకు స్వతహాగా ప్రధానిత్వం నెరపేశక్తి లేదని శ్రీ సంజీవరెడ్డి విమర్శించారు.

సభలో శ్రీ పెండెకంటి వెంకటసుబ్బయ్య, శ్రీమతి దొడ్డవనేని ఇందిర, శ్రీ సుబ్బరాజు కూడా మాట్లాడారు.

శ్రీ లంకిరెడ్డి సాంబిరెడ్డి వందన సమర్పణం చేశారు.

శ్రీ పాపిరెడ్డి ఇంట విందు జరిగినది.

పట్టంచేరులో టెలిఫోన్ ఎక్స్ఛేంజి

మెదక్ జిల్లా కలెక్టర్ చే ప్రారంభం

హైదరాబాద్, మార్చి 16— మెదక్ జిల్లాలోని పట్టం చేరులో మొన్న నూతన టెలిఫోను ఎక్స్ఛేంజి ప్రారంభించారు. సికిందరాబాద్ ట్రంక్ ఎక్స్ఛేంజికి దీనిని అనుబంధించారు.

మెదక్‌జిల్లా కలెక్టర్, శ్రీ చక్రవర్తి ఈ ఎక్స్ఛేంజికి ప్రారంభోత్సవం చేశారు.

సమాజ పురోగతిలో విద్యావంతుల పాత్ర

వ్యవసాయ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో వైస్ ఛాన్సలర్ శ్రీ పుల్లారెడ్డి వివరణ

హైదరాబాద్, మార్చి 16— తప్పును ఖండించడంలోను, మంచినిబలపరచడంలోను సంకోచించరాదని, ఈ విషయంలో విద్యావంతులపైన, విద్యాలయాలపైన ప్రత్యేక బాధ్యత వుందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు శ్రీ ఒ. పుల్లారెడ్డి నిన్న ఇక్కడ అన్నారు.

ఆరవ స్నాతకోత్సవసభలో ప్రసంగిస్తూ, కొద్దిమంది గొప్ప వ్యక్తులు ఎలా త్యాగం చేసి నాశించిన ఫలితాలు కొద్దిమంది అక్రమకులు చేసిన హానివలన తుడిచిపెట్టుకు పోతాయని అయన చెప్పారు.

20వ శతాబ్దపు భారత దేశపు చరిత్రను మూడు దశలుగా విభజించవచ్చునని, మొదటి దశ స్వాతంత్ర్య పోరాట కాలం. ఆ కాలం ఎంతో ఉత్తేజకరమైనది, పవిత్రమైనదని; రెండవ దశ 1948—1962 మధ్య కాలంలో కొన్ని మంచి పనులతోపాటు, బాధాకరమైన సంఘటనలు కూడా జరిగాయని, ఇక మూడవ దశ 1962 తరువాత ఇబ్బందుల దశగాను ప్రమాదకరమైన దశగాను ఉందని ఆయన చెప్పారు.

1962 తరువాత ప్రతి ఒక్కడు ఇతరుల జీవితాన్ని మరింత దాధాకరంగా తయారు చేయడమే జీవిత విధానంగా కనిపిస్తున్నదని, మరింత శాంతి, మంచికాలం కోసం తాను ఎదురుచూస్తున్నానని ఆయన చెప్పారు.

ప్రధాని ఉత్సవాలలో ధరించే దుస్తులు

మార్పుకు ఆలోచిస్తున్నట్టు శ్రీ ఒ. పుల్లారెడ్డి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 16— ప్రధాన ఉత్సవాలలో వాళ్లాసేవారు వేసుకునే, ప్రత్యేకమైన దుస్తుల పద్ధతిలో మార్పులు తెచ్చేందుకు పరిశీలిస్తున్నట్టు వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ ఒ. పుల్లారెడ్డి తమ వార్షిక నివేదికలో సూచించారు.

దేశంలోని అన్ని విశ్వవిద్యాలయాలు బ్రిటిషువారు ప్రవేశపెట్టిన దుస్తుల రకాలను ఇప్పటివరకు వాడుతున్నాయి.

మన దేశ సంస్కృతికి అనుగుణంగా అత్యాధునికంగా ఉండేట్టు దుస్తులను రూపొందించాలని తెలియజేశారు. త్వరలోనే ఆ దుస్తులను రూపొందించి అమలుపరచగలమనే ఆశాభావాన్ని శ్రీ పుల్లారెడ్డి వెల్లడించారు.

విపణివీధి

విజయవాడ, మార్చి 16—

బులియన్ మార్కెట్

పెంకి 1 కిలోగ్రాము	490-00
10 గ్రాములు	4-95

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో	640-00
పాలకొల్లులో	620-00
అమలాపురంలో	600-00

ధాన్యం (కొత్తవి)

అక్కుల్లు 75 కి. గ్రా.	40-25
నెంబర్లు	—

బియ్యం

అక్కుల్లు (కొత్తవి) 100 కి. గ్రా	85-00
నెంబర్లు (పాతవి)	130-00

అపరాలు

కందులు	102-00
మినుములు	104-00
పెసలు	105-00
శనగలు	120-00
వేరుశనగకాయ	—
వేరుశనగ పప్పు	—
వేరుశనగ నూనె	470-80

మద్రాసు మార్కెట్టు

మద్రాసు, మార్చి 16 —

వేరుశనగపప్పు	173-00
వేరుశనగ నూనె	465-00
వేరుశనగ పిండి	48-50
ఆముదం నూనె	285-00



లింటాస్-L. 62-90 TL

హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

He has to rush to work by 7.
Yet he reads a
NEWSPAPER
every day



Which other medium is so indispensable to so many millions without the time for anything?

For quite a few people, the working day starts earlier than for most. A quick gulp for a breakfast and they're off...with the morning paper tucked under their arm.

People can't find an excuse for not reading their newspapers and periodicals. Haste, hurry, work and worry are a part of all lives...but reading the Press despite them all is, too, the common element in all lives.

There will be times when friends, books, the radio, T.V. or the cinema will not be able to touch such rushed lives...but the morning paper tucked under the arm or the periodical by the bedside will be there—as inevitable as tomorrow's sunrise. Nobody escapes the influence of the Press, no matter what...

There is a newspaper or magazine to reach every reader in his language at the lowest cost per thousand.

Address through the Press —it costs far less

IENS

Inserted in the interest of providing information for better advertising value by

THE INDIAN & EASTERN NEWSPAPER SOCIETY

everest/759/IENS

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd Vijayawada-2, Editor Narla Venkateswara Rao.